


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 27 సెప్టెంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్



**అధికారులు ప్రజల్లో అవగాహన పెంచాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప - మేజర్ న్యూస్

ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి "సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్" పై నెల రోజుల పాటు నిర్వహించాల్సిన సెలబ్రేషన్స్, సీజనల్ కండిషన్స్, పిఎం కుసుమ్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, సోలార్, విండ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్. డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, జీఎస్టీ డిప్యూటీ కమిషనర్, జిల్లా సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ నోడల్ అధికారి జి. సుమతి, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, మెప్మా పీడి కిరణ్ కుమార్ హాజరయ్యారు. ..వార్త 2వ పేజీలో



బద్వేల్ పట్టణంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలలో సందర్భంగా 5వ రోజు దుర్గాదేవి అలంకారంతో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు.



ప్రొద్దుటూరు, అమ్మవారిశాలలో పార్వతీదేవిగా దసరా ఉత్సవాలలో సందర్భంగా 5వ రోజు వాసవీ మాత అలంకారం అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు.

8లో





## ఫుడ్ సేఫ్టీ ఏదీ?

- శుభ్రత, నాణ్యతా ప్రమాణాలకు పాతర
- కొవ్వు నూనెలు, డాల్డా, పత్తిగింజల నూనె వినియోగం
- వారాల తరబడి ఒకే నూనె అన్నింటికీ వినియోగం
- చికెన్, మటన్‌లు వారాల కొద్దీ నిల్వలు
- ప్రముఖ హోటళ్ళపై అనేక ఫిర్యాదులు
- అయినా పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు

కడప - మేజర్‌న్యూస్

ఆహార ప్రియులకు, బిర్యానీ లవర్స్‌కు అలర్ట్. వారం మొత్తం కష్టపడి వీకెండ్ లో ఫ్యామిలీతో కలిసి ఏదైనా రెస్టారెంట్లు, హోటళ్లకు వెళ్లి తింటున్నారా?.. పేరొందిన రెస్టారెంట్ క వెళ్లి డ్రీమ్ లైటింగ్ లో కూర్చొని వేడి వేడి బిర్యాని, దానికి తగ్గట్టుగా చికెన్ లాలిపప్స్.. చికెన్ 65, చికెన్ కబాబ్స్ తింటున్నారా? అయితే జాగ్రత్త.. మీరు తీసుకునే ఆహారం విషం లాంటిదే అని నమ్మక తప్పదు.. మీరు లొట్టలేసుకుంటూ లాగించే ఆహార పదార్థాలు వారాల కొద్దీ నిల్వ ఉంచి మీకు పెడుతున్నారంటే నమ్మక తప్పదు. ప్రస్తుతం చాలా మందిలో తమ ఇంటికి ఫ్రెండ్స్, బంధువులు వచ్చినప్పుడు రొటీన్ కు భిన్నగా ఫేమస్ రెస్టారెంట్లు, హోటళ్ల వైపు మొగ్గు చూపుతుంటాం. ఎందుకంటే పది రూపాయలు ఎక్కువైనా సరే ఫుడ్ రుచితో పాటు శుభ్రత, నాణ్యతా ప్రమాణాలు కూడా పాటిస్తారని. అందులో తింటే ఆరోగ్యానికి పెద్దగా ప్రమాదం ఉండదన్న గట్టి నమ్మకం. కానీ.. నాణ్యతలేని మసాలాలు.. ఫౌల్ట్రీ ఫారాల్లో చచ్చిన కోళ్లని తెచ్చి వాటితో బిర్యానీ వండి మనకు వడ్డిస్తున్నారు. కొవ్వు నూనెలు, డాల్డా కలిపిన నెయ్యి, పత్తిగింజల నూనెను చాలా హోటళ్లలో ఉపయోగిస్తున్నట్లు సమాచారం. కడప జిల్లాలో ఈ తరహా హోటల్ ఫుడ్ తిని అనారోగ్యాల భారిన పడిన సంఘటనలు ఉన్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో హోటల్ నిర్వాహకులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా... వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. వార్త 2వ పేజీలో

## కడప మొదటి మహిళా మేయర్‌గా ముంతాజ్ బేగం బాధ్యతలు

**బాధ్యతలు అప్పజెప్పిన మాజీ మేయర్ సురేష్ బాబు**

**కార్యక్రమానికి హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి**



2లో

## డ్రైనేజీ కాలువలో పెట్రో మంటలు



**తప్పిన ప్రమాదం**

**పెద్ద పెద్ద శబ్దాలతో చిలరేగిన మంటలు**

**భయబ్రాంతులకు గురై పరుగులు పెట్టిన ప్రజలు**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ విశ్వనాథ్ రెడ్డి**

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:

స్థానిక ముద్దనూరు రోడ్డులోని హెచ్‌పి పెట్రోల్ బంకు లోని భూగర్భ ట్యాంకులో నీరు కలిసిన కారణంగా బంకు యాజమాన్యం నీటిని డ్రైనేజీ కాలువ లోకి మళ్లించే ప్రయత్నం చేశారు. మంటలు చెలరేగి పెద్ద శబ్దంతో మురికి కాలువ లో ఉన్న సిమెంటు దిమ్మెలు సైతం ధ్వంసం అయ్యాయి. మంటలు ఎగిసి పడటంతో పాదాచారులు వాహనదారులు భయభ్రాంతులకులోనయ్యారు. సంఘటన స్థలాన్ని వార్త 2వ పేజీలో

## పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



5లో

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్

(మొదటి పేజీ తరువాయి)

**ధరల తగ్గింపుపై అవగాహన అవసరం..**

సిఎస్ వీసీ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మారిన ధరల విషయంపై ప్రజలకు తెలియజేయాలన్నారు. 4 వారాల షెడ్యూల్ ను సవివరంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇంటింటికి వెళ్ళి జీఎస్టీ తగ్గింపు, తగ్గింపు వలన సేవింగ్స్ గుర్చి ప్రజలకు వివరంగా తెలియజేయాలని ఆదేశించారు. జీఎస్టీ పై పోస్టరు విడుదల చేసి ప్రజలను అవగాహన పరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు.. నాలుగు వారాలకు సంబంధించి చేయపట్టాల్సిన కార్య క్రమాల షెడ్యూలును తెలియజేసారు. ఆ మేరకు పోస్టర్లు తయారు చేసి సచివాలయాలు, గ్రామ, మండలాల వారీగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు సంబంధించి జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పై నాలుగు వారాల పాటు వివిధ రకాల కార్యక్రమాలు షెడ్యూలు ప్రకారం నిర్వహించాల్సి ఉంటుం దన్నారు. ఈ నెల 22వ తేదీన ప్రారంభమైందని ఈ నెల 25 నుంచి 29 వరకు జరిగే సేవింగ్స్ పై ఇంటింటికి వెళ్లి చెప్పడం, సెప్టెంబర్ 30 నుం డి అక్టోబరు 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులు, అక్టోబరు 7 నుండి 13 వరకు విద్య, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, తదితరమైనవి, అక్టోబర్ 14 నుండి 18 వరకు టూరిజం, సేవా రంగం, రెన్యూబుల్ ఎనర్జీ, ఆటో మొబైల్స్, తదితరమైనవి, అక్టోబరు 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దీపావళి వేడుకలతో ఒక గొప్ప ముగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. నూతన జీఎస్టీ ద్వారా ఆదా అయ్యే అమౌంట్ గుర్చి ప్రజలకు తెలియజేయాలని, ఈ తగ్గిన జీఎస్టీ ద్వారా పేద, మధ్యతరగతి వర్గాల ప్రతి కుటుంబానికి కొంత మేర డబ్బులు ఆదా అవుతాయన్నారు. వ్యాపారులకు అమ్మకాలు కూడా పెరుగుతాయన్నారు. నాలుగు శ్లాబులు నుండి రెండు శ్లాబులుగా ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీపై ముఖ్యంగా గ్రామ సచివాలయాలు, స్వయం సహాయక సంఘా లు గ్రామ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు.

# నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూపు

**హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం**

**ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం**

**ప్రజా దర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రైతన్న కుదేల్ అవుతున్నాడని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తు న్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో విఫల మైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువ య్యాయని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు, చిని, టమోటా రైతులు పెట్టిన పెట్టు బడులు కూడా రావడంలేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టిం చుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తన డకన నడుస్తున్నాయని, నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 16నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమ స్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# ఫుడ్‌సేఫ్టీ.. ఏదీ..



**కడప – మేజర్‌న్యూస్ :** కాలం వేగంగా పరుగెడుతోంది.. మనిషి కూడా కాలంతో పోటీపడి పరుగెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించడమే మరిచి పోతున్నాడు. సరైన ఆహారం తినేందుకు కూడా సమయం దొరకనంతగా బిజీబిజీగా గడుపుతున్నారు. దీంతో బయట ఆహారం తీసుకునేవారి సంఖ్య పట్టణాలతోపాటు పల్లెల్లోనూ పెరిగిపోతోంది. ఉదయం బయటకు వెళితే తిరిగి ఇంటికి ఎప్పుడు వస్తామో తెలియని పరిస్థితి. ఇలాంటి సందర్భాల్లో వారికి హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లే దిక్కవుతున్నాయి. కానీ ప్రామాణిక నిబంధనలను హోటళ్ల నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించటం తప్పనిసరి. నిబంధనల ప్రకారం వండిన పదార్థాలను నిల్వచేయకూడదు. తాగునీటికి ఫిల్టర్ తప్పనిసరి. వంటనూనెను ఒక్కసారికి మించి వినియోగించరాదు. మురుగునీటికి ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. నాణ్యమైన పదార్థాలనే ఉపయోగించాలి. నిబంధనల ప్రకారం ఫుడ్ పాయిజన్ వల్ల వినియోగదారుడు అనారోగ్యం పాలైతే హోటల్ యజమాని తగు నష్టపరిహారం చెల్లించాలి. ఆ హోటల్ ను సీజ్ చేసి బాధ్యుడికి 6 నెలల జైలు శిక్షవిధించాలి. కానీ ఎక్కడా ఇవేం అమలు కావటం లేదు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేపట్టి శాంపిల్స్ సేకరించినా రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నుంచి బయటపడుతున్నారు. అధికారులు కూడా ఫిర్యాదు అందినా చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే రెండు రోజుల క్రితం కడప ఆప్సర సర్కిల్‌లోని ఒక హోటల్‌పై అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. కుళ్లిన చికెన్ అమ్ముతున్నా.. బాధితులు స్వయంగా చికెన్‌తో సహా ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

**సర్వం కల్తీమయం..**

ప్రధానంగా కడప, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో మొత్తం మీదా 500 లకు పైగా రెస్టారెంట్లు, హోటళ్లున్నాయి. 200 వరకూ స్వీట్ షాపులు, బేకరీలు, తినుబండారాలు తయారుచేసే పరిశ్రమలున్నాయని, వీటిలో చాలా వరకూ కల్తీ పదార్థాలను వినియోగించి తినుబండారాలను తయారు చేస్తున్నాయనీ సాక్షాత్తూ ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయి. కేవలం ఫుడ్ పాయిజనింగ్ కారణంతోనే కడప పట్టణంలోని ఆసుపత్రుల్లో నెలలో 100 కేసులు నమోదవుతున్నాయి. అయినా అధికారులు స్పందించడం లేదు. కడప, ప్రొద్దుటూరు, బద్వేల్, మైదుకూరు, పులివెందుల, జమ్మలమడుగు ఇలా.. ఏ పట్టణ ప్రాంతంలో కూడా అధికారులు దాడులు నిర్వహించిన దాఖలాలు లేవు. ఫలితంగా హోటల్, రెస్టారెంట్, బిరియాని సెంటర నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే సందుకొక బిరియాని సెంటర్ ఏర్పాటు అవుతోంది. నాసిరకం పదార్థాలతో బిర్యానీ చేసి తక్కువ ధరకు యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నారు. రూ.99, 100, 120 ఇలా ధరలు నిర్ణయించి పెద్దపెద్ద బోర్డులు పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇక రోడ్లపై, సందు గొందుల్లో ఉన్న కొన్ని చికెన్ బండ్ల వద్ద కూడా నాసిరకం చికెన్ అమ్మకాలు సాగిస్తున్నారు. అందమైన రంగులద్ది, రకరకాల మసాలలో పట్టించి ఒకే నూనెలో చికెన్, చేప, మటన్, లివర్ ఇలా అన్ని రకాలు వేపుడు వేసి అమ్ముతుంటారు. ఒకరోజు రాత్రి మసాలు పూసి పెట్టిన చికెన్ రెండు, మూడు రోజుల పాటు నిల్వ ఉంచి విక్రయిస్తున్నారు.

**కల్తీ ఆహారం తిని ఆస్పత్రి పాలు..**

హోటల్లో ఆహారం అంటే రోగాలని కొనుక్కు తిన్నట్టే.. హోటల్ అనే కాదు మీరు కొనే మాంసం కూడా భయంకర రోగాలని ప్రజల లోపలికి చేరవేస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం కడప పట్టణంలోని కొన్ని హోటల్స్, బిర్యానీ సెంటర్లతోపాటు జిల్లాలో పలు ప్రాంతాలలో ఫుడ్ పాయిజన్‌తో నిత్యం పలువురు ఆస్పత్రి పాలవుతున్నారు. కడప ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ బిర్యానీ సెంటర్‌లో బిర్యానీ తిని 8 మందికి వాంతులు విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యారు. మైదుకూరులో కూడా ఇటువంటి ఘటనే, ఓ హోటల్లో బిర్యానీ తిని నలుగురు మిత్రులు ఆసుపత్రి పాలయ్యారు. ఇక కుళ్లిన చికెన్ అమ్మకాలు కడప నగరంలోని కొన్ని పేరుమోసిన హోటళ్లు, చికెన్ సెంటర్లలో సర్వసాధారణంగా మారిపోయింది. ఇలా..బయటపడినవి కొన్నే. వెలుగులోకి రాని ఘటనలు మరెన్నో ఉన్నట్లు జగమెరిగిన సత్యమే. గతంలో ఫుడ్ పాయిజన్ అయిన సందర్భాల్లోనూ అధికారులు దాడులు చేసిన దాఖలాలు లేవు. ప్రతి రోజు ఏదో చోట ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యతలేని ఆహారం తిని ప్రజలు రోగాలు తెచ్చుకుంటున్నారు. డబ్బులిచ్చి మరీ ఆహారంతో పాటు రోగాలను కొంటున్నాం. కల్తీ ఆహార పదార్థాలు, పరిశుభ్రత పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం ప్రజలకు శాసంగా మారింది. నాణ్యతలేని మసాలాలు.. ఫౌల్ట్రీ ఫారాల్లో చచ్చిన కోళ్లని తెచ్చి వాటితో బిర్యానీ వండి మనకు వడ్డిస్తున్నారు. కొవ్వు నూనెలు, డాల్డా కలిపిన నెయ్యి, పత్తిగింజల నూనెను చాలా హోటళ్లలో ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లోనే జరుగుతుందనుకోవటం పొరపాటు. ఏసీ హోటళ్లు .. రెస్టారెంట్లలోనూ కల్తీ పెద్దఎత్తున జరుగుతోంది. మిగిలిపోయిన ఆహారాన్ని ఫ్రిజ్లో ఉంచి వేడిచేసి వడ్డించడం, నిల్వఉంచిన మాంసంతో చేసిన బిర్యానీలతో, ఇతర వంటకాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. సరిగ్గా ఉడికించని మాంసం తింటే అందులోని బ్రుసెల్లోసిస్ వైరస్ మనిషి శరీరంలోకి చేరుతుందని నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ మీట్ నిర్వహించిన పరిశోధనలో తేలింది. ఈ వైరస్ మనలో ఫ్లూతో సహా ఎనిమిది రకాల వ్యాధులకి మూల కారణం, మేకలు, గొర్రెలను తక్కువ ధరకు వస్తున్నాయని హోటల్ నిర్వాహ కులు వాటినికొని మనకు వండి పెడుతున్నారు. ఇలా.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు, చికెన్ సెంట ర్లపై ఉక్కుపాదం మోపాలని ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆ దిశగా అడుగులేస్తారో లేదో.. వేచిచూడాలి.

# కడప మొదటి మహిళా మేయర్‌గా ముంతాజ్ బేగం బాధ్యతలు స్వీకరణ

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరపాలక సంస్థ మొట్టమొదటి మహిళ ఇంచార్జ్ మేయర్ గా ముంతాజ్ బేగం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. క మిషనర్ మనోజ్ రెడ్డి మేయర్ పదవి పత్రాలపై ఆమెతో సంతకం పెట్టించారు. ఈ సందర్భంగా మేయర్ ఛాంబర్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ మేయర్ పదవి రావడం సంతోషంగా ఉందని, మరోపక్క మేయర్ సురేష్ బాబును అవినీతి ఆరోపణల తో ప్రభుత్వం పదవి నుంచి ఆయనను తొలగించడం బాధగా ఉందని తెలిపారు. డిప్యూటీ మేయర్‌గా ఉన్న తనను ప్రభుత్వం ఇంచార్జ్ మేయర్‌గా నియమించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇన్చార్జి మేయర్ డివిజన్ రవీంద్ర నగర్ నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం మేయర్ ఛాంబర్ లో ఇన్చార్జి మేయర్ గా ఆమె బాధ్యతలను స్వీకరించారు. నాకు బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర ప్రభుత్వానికి , సహకరించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ మేయర్ సురేష్ బాబు కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర నగర్ అభివృద్ధి చేశామని, ఇప్పుడు నగరమంతా అభివృద్ధి చేసేందుకు అవకాశం వచ్చిందని దీనిని సద్వినియోగం చేసుకొని కడప నగరం నగరంలో ఉన్న ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఇన్చార్జి మేయర్ భర్త జమాల్ వల్లి మాట్లాడుతూ రవీంద్ర నగర్ ప్రజల ఆశీస్సులతో 1966 నుంచి రాజకీయాల్లో ఉన్నామని తెలిపారు. నా తల్లి, నేను, నా భార్య రెండుసార్లు పదవులను అలంకరించామని చెప్పారు. 41వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్ స్థాయి నుండి ప్రస్తుతం మేయర్ పదవిని అలంకరించామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. నగరం లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు అందరూ సహాయ సహకారాలు అందించడం వల్ల నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోతామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలో పెట్రో మంటలు

(మొదటి పేజీ తరువాయి)

సీఐ విశ్వనాథరెడ్డి పర్యవేక్షించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంపై స్పందించిన అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని ప్రమాద ప్రమాద తీవ్రత ను తగ్గించే చర్యలు చేపట్టారు. ఈ పెట్రోల్ బంకులో అధిక వర్షాల కారణంగా వర్షపు నీరు భూగర్భంలోని ట్యాంకర్ లోకి చేరింది. ఈ నీటిని మళ్లించే ప్రయత్నంలో భాగంగా నీటిని మురుగు కాలువలోకి వదిలారు. డ్రైనేజీ కాలువలు కలిసిన పెట్రోలు కాలువలో ప్రవహించిన దూరం మంటలు పెద్ద ఎత్తున చెలరేగాయి. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. మురుగు కాలువలకు నష్టం వాటిల్లింది.



# కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజీలో ఉచిత కంటి వైద్య శిబిరం

**అభ్యాసంతో పాటు సేవా కార్యక్రమాలలో కందుల విద్యా సంస్థలు**




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజ్, పుష్పగిరి విట్రో రెటీనా హాస్పిటల్ (పుష్పగిరి ఐ హాస్పిటల్) సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరం సెప్టెంబర్ 26న, కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేయబడింది. కాలేజ్‌లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు, మెడికల్ చుక్కల మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ, "ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం కూడా విద్యా సంస్థల బాధ్యత. ఈ శిబిరం ద్వారా మా సిబ్బందికి అవసరమైన వైద్య సహాయం అందించగలిగినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ, "సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం పట్ల నిబద్ధతతో ఉన్నాము. వారి సంక్షేమమే మా ప్రాధాన్యం. ఈ విధమైన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది పాల్గొనగా, వారిలో 120 మందికి ఉచిత కంటి అద్దాలు, అవసరమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్ (ఆప్తమెట్రిస్ట్), డీ. రాజశేఖర్ (క్యాంప్ కోఆర్డినేటర్), ఎన్ఎస్ఎస్ కార్యనిర్వాహణ అధికారి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# రిక్రియేషన్ క్లబ్ నందు వ్యక్తి మృతి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగ సముద్రం పంచాయతీలోని సుందరయ్య కాలనీకి చెందిన శౌరి (50) పట్టణంలోని మెయిన్ రోడ్డు శ్రీ రామచంద్ర రిక్రియేషన్ క్లబ్ నందు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై కొండారెడ్డి ఏఎస్ఐ మూర్తిలు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించడం జరిగింది.

# కడపలో టూరిజం సర్క్యూట్ అభివృద్ధికి అవకాశాలు: లయన్ చిన్నపరెడ్డి




**కడప రిమ్స్, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినం సందర్భంగా, కడప నగరవనంలో ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఇంటాక్) చాప్టర్ మరియు లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటాక్ సమావేశం మరియు హెరిటేజ్ వాక్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఇంటాక్ జాతీయ గవర్నింగ్ సభ్యులు, కడప చాప్టర్ కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి మాట్లాడుతూ "కడపలో అనేక కళాత్మక, సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యత గల దర్శనీయ ప్రదేశాలున్నాయి. వీటన్నిం టిని ఒక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తే పర్యాటక రంగం పెరుగుతుంది," అన్నారు. అంతేకాక, "పర్యాటక అభివృద్ధి వల్ల రవాణా, ఆతిథ్యం, గైడ్ సేవల వంటి ఉపరితల రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీనివల్ల జాతీయ స్థూల ఆదాయం పెరిగే అవకాశమూ ఉంది" అని పేర్కొన్నారు. తదనంతరం నగరవనం ఫారెస్ట్ రేంజర్ ప్రసాద్, డెప్యూటీ రేంజర్ మల్లికదేవి, టూరిజం కమిటీ సభ్యుడు డా. వెల్లాల వెంకటేశ్వరాచారి తదితరులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా. రంగనాథరెడ్డి, సెక్రటరీ గునిశెట్టి సాయి, జోన్ ఛైర్మన్ వెంకటసుబ్బయ్య, ఎన్విరాన్మెంటలిస్టు ఓ. వీరెడ్డి, రిసోర్స్ పర్సన్ గునిశెట్టి శ్రీనివాసులు, వైవీయూ రామసుబ్బారెడ్డి, రాయలసీమ టూరిజం సొసైటీ కార్యదర్శి జనార్ధనరాజు, రొటేరియన్ తాజుద్దీన్, గౌరిశంకర్, నాగమునిరెడ్డి, శివశంకర్ రెడ్డి, రమేష్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో పార్వతి అమ్మవారు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** కడప జిల్లా, పెండ్లిమర్రి మండలం పొలతల క్షేత్రంలో వెలసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము నందు శుక్రవారము శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలం కరణలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఉభాయదారులైన బి. మల్లికార్జున (అర్చక) మరియు వారి కుటుంబ సభ్యులు వేదం పండితుల అధ్వర్యంలో శ్రీ గాయత్రీ దేవి కి ప్రత్యేక పూజలు చేయగా. అనంతరము ఆలయ కార్యనిర్వహణాధికారి యం. క్రిష్ణ నాయక్ గారు, టీడీపీ నాయకులు శిరిగి రెడ్డి రాజారెడ్డి గారు ఉభాయదారులకు అమ్మవారి పసుపు కుంకుమ తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది. ఈ పూజ కార్యక్రమములో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది,మరియు భక్తులు పెద్దయత్తున పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేడు శనివారం స్పెషలిస్ట్ డాక్టర్ల చే ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని స్థానిక ప్రాథమిక వైద్యాధికారి సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ వైద్య శిబిరం ఉదయం 9 గంటలకు నుండి సాయంత్రం 4 గంటల వరకులి నిర్వహించడం జరుగుతుందని అవసరమైన వారికి రక్త పరీక్షలు, మందులు, గర్భిణిలకు స్కానింగ్ పరీక్షలు, చిన్నారులకు అవసరమైన టీకాలు ఉచితంగా చేయబడునని, ఈ వైద్య శిబిరం నందు కడప రిమ్స్ ఆస్పత్రి నుంచి కంటి పరీక్షలు, ఎమ్.డి జనరల్ మెడిసిన్, చిన్నపిల్లల వ్యాధి నిపుణులు, మానసిక వ్యాధి నిపుణులు, స్త్రీ వ్యాధి నిపుణులు, చెవి ముక్కు గొంతు వ్యాధి నిపుణులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించెదరిని, ముఖ్యంగా ప్రమాదబరిత గర్భిణీలు, బాలింతలు, యుక్త వయసు బాలికలు, అదుపులో లేని షుగర్, బీ పి వ్యాధిగ్రస్తులు, కంటి శుక్లాలు ముదిరిన వారు మరియు ఇతరత్రా దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు దువ్వూరు పరిధిలోని 15 సచివాలయాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సదవకాశంగా భావించి విరివిగా పాల్గొనవల్సినదిగా కోరడమైనది. ముఖ్యంగా ప్రజలు వచ్చునపుడు వారి వైద్య రిపోట్స్ తో పాటు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాల్సిందిగా కోరారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న శ్రీ దత్తాత్రేయ స్వామి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ముని మనవడు శ్రీ దత్తాత్రేయ స్వామి ఆయన సతీమణి రాధ, కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యాపు వెంకట సురేష్ బాబు ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలును అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, ముచ్చర్ల శేషయ్య, కమిటీ సభ్యులు ఉన్నారు.

# 12వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ 12 వార్డులో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడడం తెలుగుదేశం కార్యకర్తల బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, డీలర్ మొహమ్మద్ గౌస్, సత్తార్, రెహమాన్, భాష, కృష్ణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలంబడి కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

**మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి**




**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి యం. సరస్వతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి వరి సాగును చేసినట్లయితే సాగు ఖర్చును తగ్గించుకొని మంచి ఆరోగ్యవంతమైన అధిక దిగుబడిని పొందడానికి అవకాశం ఉంటుందని పొలంబడి కార్యక్రమంలో రైతులకు తెలియజేశారు. రైతులు వారి పొలాలలో ఉన్న చీడపీడలను గుర్తించి అవసరం మేరకు మాత్రమే రసాయనిక మందులను వాడాలని తెలియజేశారు. వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ విశ్లేషణ మరియు ప్రధాన క్రిమికీటాధుల జీవిత చక్రాలపై విశ్లేషణను, ఐఆకుల కత్తిరింపు, వంగడాల డిఫోల్యేషన్ ప్రయోగాలు ఫలితాలు పరిశీలనను ఈ కార్యక్రమంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ శారదా దేవి అలంకరణలో అంకమ్మ తల్లి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని నడివురిలో వెలసిన శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం శరన్నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ అంకమ్మ తల్లి శ్రీ శారదా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామున అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, సాయంత్రం లలిత సహస్రనామం, కుంకుమార్చన సేవ, మంగళ హారతి, ప్రత్యేక పూల అలంకరణతో ఆలయ అర్చకులు మోహన్ కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# శ్రీ అంకాలమ్మ ఆలయంలో ధనలక్ష్మి అలంకారం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల వెలసిన గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ బాబు, చంద్రశేఖర్ స్వామిల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి దంపతులు, టిడిపి నాయకులు టైలర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్రప్రసాద్, ఈవో కెవి రమణ, ఆధ్వర్యంలో పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి ఆలయంలో వనవిహారీని అలంకారం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** శ్రీ వాసవి అమ్మవారి ఆలయంలో.. పట్టణంలోని శ్రీ వాసవి అమ్మవారి శాలలో వెలిసిన శ్రీ వాసవి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారూ వనవిహారీని అలంకారంలో భక్తులకు దర్శనించారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లు చేశారు . ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

# కాశినాయన మండలంలోని ప్రజా సమస్యలు పట్టించుకుండే నాయకులే లేరా ?

**ఆ మండలానికి రోడ్లపై ప్రయాణించాలంటే నరకయాతన తప్పదు..**

**ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి గంగణపల్లె, గొంటువారిపల్లె, వరికుంట్ల చెరువులకు నీరందించాలి.**

**అధికార పక్షం నాయకులు కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరించడం దారుణం..**

**ప్రజల ఓట్లతో గెలిచిన వైస్సార్సీపీ ఎమ్మెల్యే కి ప్రజల సమస్యలు పట్టవా.**

**పదవులు కావాల్సినప్పుడేనా నాయకులకు ప్రజలు కనపడేది..ప్రజల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కనపడవా ..**

**కాశి నాయన మండలంలోని ప్రజల ఆవేదన**

**బద్వేల్ (కాసినాయన) మేజర్న్యూస్ :** కాశినాయన మండలంలోని ప్రజా సమస్యలు పట్టించుకుండే నాయకులే లేరా అనిఆ మండలానికి రోడ్లపై ప్రయాణించాలంటే నరకయాతన తప్పదు.ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి గంగణపల్లె, గొంటువారిపల్లె, వరికుంట్ల చెరువులకు నీరందించాలి అని కాశినాయన మండలంలోని ప్రజలు అధికారులకు నాయకులకు విన్నవించుకున్న ఆ సమస్యలు పరిష్కరించే నాయకుల లేరా అంటూ మండలంలో నివసిస్తున్న ప్రజలు విమర్శిస్తున్నారు. కాశినాయన మండలంలో ప్రధాన రహదారులు అద్వాన్నంగా తయారయ్యాయి.రోడ్లు రోడ్లను మరమ్మత్తులు చేసి అధికార యంత్రాంగం గాని అదేవిధంగా ప్రజా నాయకులు స్పందించకపోవడం చాలా దుర్మార్గమనిప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా వారు ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం దేనికి నిదర్శనం అన్నారు.జ్యోతి క్షేత్రం కు వెళ్లే ప్రధాన రహదారిలో ఓబులాపురం-మిద్దెల వరకు ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.అదేవిధంగా ఓబులాపురం-వరికుంట్ల వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు బలపడి రోడ్డును పూర్తిగాకప్పివేసేవిధంగాతయారయ్యాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఆ రహదారి వెంబడి పెద్ద పెద్ద వాహనాలు వచ్చినప్పుడు మోటారు సైకిల్, ఆటో లాంటి చిన్న చిన్న వాహనాలు ప్రక్కకు వెళ్లేందుకువీలులేక కంపచెట్ల లోపలికి దూసుకెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని రోడ్లను బాగుచెయ్యాల్సిన ఆర్-బి అధికారులు రోడ్లు ఎలా వున్నా,ప్రజలు ఏమైపోయిన సంబంధమే లేనట్టు వ్యవహరిస్తున్నారు. ఆర్-బి అధికారులు ఉన్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నెల రోజుల క్రితం ఈ సమస్యపై అనేక పత్రికల్లో అనేక సార్లు ప్రజల ఇబ్బందులపై స్పందించి పాత్రికేయులు రాస్తే ఒక్క అధికారి కానీ,ఒక్క నాయకుడు కానీ స్పందించిన పాపాన పోలేదు.ఇక ప్రజాపాలకులు ప్రజల చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తూ టీవీల్లో,పేపర్లలో,వాట్సాప్ గ్రూపుల్లో పబ్లిసిటీ చేసుకుంటున్నారు తప్ప...నియోజకవర్గంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నార నినిజాయితీగా ప్రజల కష్టాలను,సమస్యలనుతెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే నాయకులు ఒక్కరు కూడా లేరే అని ప్రజలు మాట్లాడు




కుంటున్నారు. అదేవిధంగా మండలంలోనిఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి చెరువుల కు నీరందించాలి.మండలంలో బోర్లకు నీళ్లు రాక రైతులు వర్షాధార పంటలపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది.వరుణ దేవుడన్న సకాలంలో వాన కురిపిస్తాడు అనుకుంటే రైతులకు ఎదురు చూపులు మిగులుతున్నాయి.మండలంలో బంగారం పండించే కొన్ని వందల ఎకరాలు భీడుభూములుగా ఉన్నాయి. గంగణపల్లె తెలుగు గంగ కాలువ వద్ద గత వైసీపీ ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారాగంగణపల్లె,గొంటువారిపల్లె,వరికుంట్ల చెరువులకు నీళ్లు అందించాలని పనులు ప్రారంభించారు.గత కొన్ని నెలలుగా పూర్తి స్థాయికి వచ్చి పనులు ఆగిపోయాయి.వర్షాలు సరిగా కురవక,బోర్లకు నీళ్లు రాక,పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.దిక్కుతోచని స్థితిలో వ్యవసాయాన్ని వదిలేసి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తిచేసి, గంగణపల్లె, గొంటువారిపల్లె,వరికుంట్ల చెరువులకు నీళ్లు అందించి రైతుల కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.అదేవిదంగా ఓబులాపురం-వరికుంట్ల వరకు ఉన్న రోడ్ల దుస్థితిని గమనించి కనీసం పెద్ద పెద్ద గోతులనన్నా పూడ్చి,రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని కాశి నాయన మండలం ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# "హరి హరి" జన వాడ రోడ్డు బురద మయం

**నడవాలంటే నరక యాతనే - విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు**

**- అధికారులూ స్పందించండి**



**పెండ్లిమర్రి, మేజర్న్యూస్ :** పెండ్లిమర్రి మండలం కొండూరు పంచాయతీ పరిధిలోని హరిజనవాడ రోడ్డు తీవ్ర అసౌకర్యంగా ఉండటంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పూర్తి స్థాయిలో అధ్వానంగా తయారవడంతో, ఒక వైపు బురద మిగిలి ఉండగా, మరోవైపు కంప చెట్లు అల్లుకుని బస్సులు వెళ్లే మార్గం పూర్తిగా దెబ్బతింది.ఈ దారిలో రోజూ ప్రయాణించే స్కూల్, కాలేజీ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు దుస్థితి కారణంగా బస్సులు హరిజనవాడకు వెళ్లడం లేదని గ్రామస్తులు తెలిపారు.. పాఠశాలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు నడిచే దారినే భరోసాగా చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానికులు మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా ఈ రోడ్డు మాకు సమస్యగా మారింది. మేము అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదు" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా సాగేందుకు, విద్యకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి, రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఐదేళ్ల ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశానికి వై.వీ.యూ దరఖాస్తులు

**ఇంటర్మీడియట్ ఎం.పీ.సీ. బై.పీ.సీ. ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు**

**పెండ్లిమర్రి మేజర్న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో ఎమ్మెస్సీ ఎర్త్ సైన్స్ విభాగంలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ అప్లైడ్ జియాలజీ కోర్సు లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు సంచాలకులు టి .లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఈ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ, బై.పి.సి.లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిధిలోని ఏపీ మైన్స్ అండ్ జియాలజీ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ రాయల్టీ ఇన్స్పెక్టర్, జియాలజిస్ట్ గా అర్హత పొందవచ్చున్నారు. ఇంకా ఏపీ.ఎస్ఆర్ఏ.సీ, ఏపీ ఎస్ ఎమ్ డి సి , ఏపీ గ్రౌండ్ వాటర్ బోర్డ్ వంటి సంస్థలలో అవకాశాలు లభిస్తాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే లెక్చరర్ పోస్టులకు అర్హులన్నారు. సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లో లెక్చరర్ గా, సెంట్రల్ గవర్నమెంట్ ఓ ఎన్ జి సి, జి ఏ ఐ ఎల్ , సెయిల్, కోల్ ఇండియా లిమిటెడ్, బి.పి.ఎల్ , ఇస్రో తదితర సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చున్నారు ఆసక్తిగల విద్యార్థులు రిజిస్ట్రేషన్, మరియు ఇతర వివరాలకు 8985597928 ,9985442196 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# మహాలక్ష్మిదేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మా లే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవ రాత్రులఉత్సవాలు శుక్రవారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐదవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్డిఎఫ్సి బ్యాంకులో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ముఖ్య అతిథులుగా బి వివిఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి**



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని హెచ్డిఎఫ్సి బ్యాంకులో శుక్రవారం దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని బ్యాంకులో అమ్మవారికి వేద పండితులచే విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బ్యాంకు సీనియర్ మేనేజర్ సుదర్శన్, మేనేజర్ భాస్కర్ ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి వారి సిబ్బంది హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం బ్యాంకు సిబ్బంది సుబ్బారెడ్డి దుషాలతో సత్కరించారు . ఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ అధినేత సుబ్బారెడ్డి మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొంది బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడే విధంగా సహాయ సహకారాలు అందించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అయ్యప్ప చరణ్ సుదర్శన్, ట్రాన్స్పోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బుసిరెడ్డి వెంకటకృష్ణా రెడ్డి భౌతిక కాయానికి నివాళి అర్పించిన పుత్తా నరసింహ రెడ్డి



**చింతకొమ్మదిన్నె మేజర్న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం రసూల్ పల్లి పంచాయతీ పరిధిలోని దౌలత్పురం గ్రామంలో బుసిరెడ్డి సుబ్బా రెడ్డి గారి కుమారుడు బుసిరెడ్డి వెంకటకృష్ణా రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చెన్నైలోని ఆసుపత్రిలో చేరడం జరిగింది ఆయన ఆరోగ్యం విషమించడంతో గురువారం తుది శ్వాస విడిచారు అనంతరం తన స్వగ్రామానికి భౌతిక కాయాన్ని తరలించారు. ఈ విషాద విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహ రెడ్డి గ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి ఆయనకు గౌరవప్రదమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి బాధాకర సంఘటనల సమయంలో కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం మన బాధ్యత. మృతుని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆయనకు నివాళులు అర్పించారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనం..!

**బద్వేల్ మేజర్న్యూస్ :** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో వెలసినటువంటి శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం నందు జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి. శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చినది. ఉదయము నుంచే ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సుబ్బరాయుడు స్వాముల వారి ఆధ్వర్యంలో. గణపతి పూజ కుంకుమార్చన . పంచా మృతాబి షేకము. నవగ్రహ శాంతి పూజ .నవగ్రహ శాంతి హోమము శ్రీ అన్నపూర్ణాదేవి కి. హోమకంకర్యములు జరిగినవి . అశేష సంఖ్యలో భక్తులు ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదములు తీసుకొని రి. కమిటీ సభ్యులైనటువంటి కమ్మర వెంకట రాజేష్ గోవిం దీన్నే చిన్న బ్రహ్మయ్య చారి. సి వి నాగేశ్వరరావు ఇతర కమిటీ సభ్యులు మహిళా మండల సభ్యులు ఉదయం నుంచే భక్తులందరికీ అసౌకర్యం కలగకుండా సౌకర్యాల పర్యవేక్షణ చేసిరి . ఈరోజు శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి కి. ప్రత్యేక హోమ పూజా కైంకర్యముల దాతలుగా. రాచేపల్లి గోపాల చారి వీరి శ్రీమతి జయమ్మ రాచేపల్లి హరి వీరి శ్రీమతి నీరజ . నారోజి మని విష్ణు ఆచారి . వీ రి శ్రీమతి వైష్ణవి కుటుంబ సభ్యులు . గోసుల వీరారెడ్డి వీరి శ్రీమతి గౌరీ . కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిరి. అనంతరము స్థానిక వ్యాపారవేత్త బర్మా బజార్ వెంకటసుబ్బయ్య గారు తదితరులు పట్టణ ప్రముఖులు ఇచ్చుటి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరము భక్త బృందానికి అంతటికి తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమము భక్తులకు ఏర్పాటు చేశారు



# వాసవి మాతను దర్శించుకున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మశ్రీ

### ఆహ్వానించిన వర్తకసంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్నసుబ్బారావు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు దేవి నవరాత్రుల సందర్భంగా బద్వేల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మశ్రీ అమ్మవారిని దర్శించుకున్నరు. బద్వేల్ పట్టణంలో అత్యంత వైభవంగా ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకు నిఉత్సవాలను తిలకించేందుకు అమ్మవారి శాల వద్ద చేరుకున్న ట్లుతెలు సుకున్న విషయం ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు కమిటీ సభ్యులు సాధ్వరంగా ఆహ్వానించిఆలయ ప్రధాన అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఉపాధ్యక్షులు యాదాల కృష్ణమూర్తి దశ సుబ్బరాజా కమిటీ సభ్యులు కొండపల్లి సాయి తులసి సుబ్బారావు గోన కుంట్ల చంద్రమోహన్ ఫారెన్సిస్ట్ నరసింహారావు దర్శ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గలపల్లిలో ఇంటింటికి స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లి పంచాయతీ పరిధిలోని బుగ్గలేటిపల్లి, బుగ్గలపల్లి హరిజనవాడ, మరియు 1132022 రేషన్ షాప్ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి, క్యూ.ఆర్.కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులను వి. ఆర్. ఓ. హెచ్. లక్ష్మీ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం. సుశాంత్ రెడ్డి,రేషన్ డీలర్ బిట్టి. గౌరి, టీడీపీ నాయకులు ఉప్పు శ్రీనివాసులు, ఐటీడీపీ నేత బిట్టి ఆది ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నూతన కార్డులు అందజేశారు. ఐ. టి. డి. పి. నేత బిట్టి ఆది మాట్లాడుతూ ఈ కార్డుపై ఉన్న క్యూ.ఆర్.కోడ్ ను స్కాన్ చేయగానే, కుటుంబ సభ్యుల వివరాలు వారి పేర్లు, వయసు, సంబంధం, ఈ. కే. వై. సి.స్థితి, రేషన్ కేటాయింపు మరియు ఇప్పటికే తీసుకున్న సరుకుల వివరాలు తెలుసుకోవచ్చని ప్రజలకు సులభతరం చేయడమే ఈ కొత్త స్మార్ట్ రైస్ కార్డుల లక్ష్యమని అధికారులు,బిట్టి ఆది పేర్కొన్నారు.

## పరుల సేవయే పరమాత్మ సేవ అనాధ వృద్ధులకు అన్నదానం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మానవ సేవే మాధవ సేవ, పరుల సేవయే పరమాత్మ సేవ, ప్రార్థించే పెదాలకంటే సేవ చేసే చేతులు మిన్న అని మధర్ థెరిస్సా చెప్పిన వ్యాఖ్యలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం సంఘ సేవకుడు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మనవడు తోపిరెడ్డి షణ్ముఖ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను అనాధల మధ్య నిర్వహించారు. అలాగే అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ గత 28 ఏళ్ల నుంచి అమ్మ అనాధ వృద్ధాశ్రమం, 20 ఏళ్ల నుంచి మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృధ్ధాశ్రమాలను వేంపల్లెలో నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. అన్నదానం మహాదానమని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, వేంపల్లెకు చెందిన ప్రముఖ సంఘ సేవకుడు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తన మనువడి పుట్టిన రోజు వేడుకలను అనాధల మధ్య నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పవన్ కుమార్ రెడ్డి, లక్ష్మిదేవి, కల్లూరు దేవి ప్రియాంక, లక్ష్మి ప్రసాద్ రెడ్డి, నిరీసారెడ్డి, సుజాత, సరళమ్మ, ప్రతాపరెడ్డి, ఆశ్రమ నిర్వాహకుడు సుబ్బయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి

### సింహాద్రిపురం మండలంలో మొక్కల నాటకం కార్యక్రమంలి

### తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండల సచివాలయంలో కడప జిల్లా ఉపాధి హామీ పీడీ ఆదిశేషా రెడ్డి , ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ అధికారుల సమక్షంలో మొక్కల నాటకం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి , సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగి రెడ్డి మాట్లాడుతూ "ప్రతి ఇల్లు ఒక మొక్క నాటితే ఆ గ్రామం పచ్చదనంతో నిండిపోతుంది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. పచ్చదనం పెరగడం వలన వాతావరణ మార్పులు తగ్గి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం లభిస్తుంది. ఈ రోజు మనం నాటిన మొక్క రేపటి తరాలకు జీవనాధారం అవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ "ఇలాంటి పర్యావరణ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనడం అవసరం. ఒక మొక్క నాటడం అంటే ఒక జీవిని కాపాడినట్లే. ఈ ప్రయత్నం వల్ల గ్రామాలు, మండలాలు పచ్చదనంతో కళకళలాడతాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఈ రకమైన



సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయం" అని అన్నారు. అనంతరం పి డి ఆదిశేషా రెడ్డి ఉపాధి హామీ పీడీ మాట్లాడుతూ "ఉపాధి హామీ పథకం కేవలం పనికి మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు, గ్రామాల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతోంది. అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుండా ప్రతి గ్రామస్తుడు ఈ ప్రయత్నంలో భాగస్వామ్యం కావాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కే.ఎల్.ఎం.మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ముందస్తు దసరా వేడుకలు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని కే. ఎల్. ఎం. మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు దుర్గాదేవి తొమ్మిది రూపాలైన నవదుర్గాల అలంకారాలను ధరించి, ఒక్కో రూపం యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థినుల సృజనాత్మకత, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే ఈ కార్యక్రమం ఆసక్తికరంగా సాగింది. దసరా పండుగ యొక్క భౌతిక, ఆధ్యాత్మిక విశిష్టతను ప్రిన్సిపాల్ డా. రత్నమ్మ విశదంగా వివరించారు. వేడుకలకు ముందు పూజా కార్యక్రమం నిర్వహించబడింది, అందులో విద్యార్థినులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కే. రాజేశ్వరి , మేనేజింగ్ డైరెక్టర్ డా. కె. చంద్ర ఓబుల్ రెడ్డి విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. వారు మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే కాక, వారిలో నైతిక భావాల్ని బలపరచడానికీ దోహదపడతాయి," అన్నారు. కళాశాల ఆవరణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొనగా, విద్యార్థినులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కానిస్టేబుల్ శిక్షణకు సన్నాహాలు

### పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో కడప నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) శుక్రవారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పరిశీలించారు, . ఈ సందర్భంగా శిక్షణా కేంద్రంలోని వసతి ఏర్పాట్లను, తరగతి



గదులను, కార్యాలయ గదులను, మైదానం, అంతర్గత రహదారులను, బాటిల్ అబ్స్టాకల్స్ ను పరిశీలించారు. డి.టి.సి ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణ కేంద్రంలోని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు, శిక్షణకు వచ్చేవారికి ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు, ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు , డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# పాలకులు మారుతున్నా ప్రాజెక్టుల పురోగతి లేదు

### రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో పలు కాలాలుగా పెండింగ్‌లో ఉన్న గాలేరు నగరి ప్రాజెక్టును పూర్తిచేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సీకే దిన్నె మండలంలో ఉన్న గుర్రం గుంపు స్టాక్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పాలకులు మారుతున్నా ప్రాజెక్టుల పురోగతి లేదన్నదే వాస్తవంగా పెండింగ్‌లో ఉన్న గాలేరు నగరి ప్రాజెక్టుకు ఇప్పటికీ సరైన నిధులు కేటాయించకపోవడం దారుణం" అని విమర్శించారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుల కన్నా ముందుగా ప్రారంభమైన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టు పనుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, గుర్రం గుంపు స్టాక్ పాయింట్‌ను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పాయింట్ పూర్తైతే ఈ ప్రాంతంలోని చెరువులకు సాగునీరు, త్రాగునీటి సమస్యలు తీరుతాయన్నారు.క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రభుత్వం దృష్టికి వాస్తవాలు తీసుకెళ్లేందుకు రైతు సంఘం క్షేత్రస్థాయి పర్యటనలు



చేపడుతోందని తెలిపారు. పదవుల కోసం మాత్రమే రాజకీయ నాయకులు పని చేస్తున్నారు. అభివృద్ధిపై మాత్రం నోరు మెదపడం లేదు అని విమర్శించారు.పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు చెప్పారు.ఈ పర్యటనలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, దస్తగిరి రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చిన్న సిద్దయ్య, రహీం, అనిపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక రైతులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్.. - బద్వేల్ టౌన్ కార్యదర్శి శ్రీనివాసులు..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** సిపిఎం బద్వేల్ ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ బద్వేల్ టౌన్ కార్యదర్శి శ్రీనివాసులు పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు బద్వేల్ టౌన్ సుందరయ్య భవన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజక వర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని పాలకుల నిర్లక్ష్యం కారణంగ సమస్యలు అలాగే ఉన్నాయని వారుతెలిపారు, సిపియం గ ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూములు, ఇంటి పట్టాలు, ఎన్ఓసి సర్టిఫికెట్లు, మున్సిపాలిటీ అభివృద్ధి,నియోజకవర్గ అభివృద్ధి,బ్రహ్మ సాగర్ పిల్ల కాలువలు, త్రాగునీరు,డ్రైనేజి,పేదల కాలనీలో మౌలిక సదుపాయాలు ప్రజల సమస్యల మీద నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని రాబోవు రోజుల్లో ఈ పోరాటాలను మరింత విస్తృతం చేయడానికి పార్టీ కార్యకర్తలను సైదాంతి కంగ సన్నద్ధం చేయడం కోసమే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు, రెండు రోజులపాటు జరిగే ఈ క్లాసులకు సిపిఎం రాష్ట్ర



కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి వి, వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు, దడాల సుబ్బారావు జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ హాజరు కానున్నారని ఈ రెండు రోజుల క్లాసులకు పార్టీ సభ్యులందరూ హాజరై బద్వేల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు రాజకీయశిక్షణా తరగ తులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు %ఎ%. సుబ్బరాయుడు పార్టీ సభ్యులు వెంకటేశ్వర్లు,రామయ్య పాల్గొన్నారు,

# కానగూడూరులో స్వస్త్ నారి సశక్త్ పరివార్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం కానగూడూరు విలేజ్ హెల్త్ క్లినిక్ నందు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం వైద్యాధికారి డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ సందర్భగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ మహిళలు, హేమలత మాట్లాడుతూ పిల్లలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా సాధికారత కల్పించే ఉద్దేశంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనదని ఈ కకార్యక్రమంలో ప్రసూతి, చిన్న పిల్లలు, కంటి, ఈఎన్టీ, దంత, సైకియాట్రీ, డెర్మటాలజీల యందు వైద్య సేవలు అందించబడినవి,మహిళలకు హిమోగ్లోబిన్ స్థాయి, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని గర్భిణి మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేయడం జరుగుతుందనిఅలాగే పౌష్టికాహారం ప్రాధాన్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించబడుతుందని తెల్పడమైనది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తోట శేషయ్య రాయల్,ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, సి హెచ్ ఓ విజయ కుమారి, పి హెచ్ ఎన్ శాంతకుమారి, మరియు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి , సీ హెచ్ ఓస్, ఏ ఎన్ మ్స్, ఆశా కార్య కర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము

## సిజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్: నాగరాజు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం తొం దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము ను తొండూరు వైద్యాధికారి డాక్టర్: ఆరిపుల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్: నాగరాజు ఆకస్మాతుగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము తనిఖీ చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖజా మొద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్: నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహనా కల్పించి,దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బొదకాలు, మెదడువాపు వ్యాది వ్యాధులు వస్తాయి కావున ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని అలాగే ఈ కార్యక్రమములో కంటి పరీక్షలు,గర్భవతులకు,,దంత పరీక్షలు,చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించారు అని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్: నాగరాజు అన్నారు ఈ కార్యక్రమములో ఎపిడెమియాలజిస్ట్ ఖజా మొద్దీన్. డాక్టర్:రెస్మా,డాక్టర్: సౌజన్య చర్మ వ్యాది నిపుణులు, డాక్టర్:అనన్య గైనకాలజిస్ట్,డాక్టర్:జాసిత జనరల్ మెడిసిన్, సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ రాఘవ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటవీధి లో స్వస్తి నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి బాలికల ఉన్నత పాఠశాల నందు స్వస్తి నారి స శక్తిపరివార్ అభయాన్ ప్రోగ్రాము జరగడమైనది.ఈ కార్యక్రమమునకు స్థానిక మున్సిపల్ కమిషనర్ వి నరసింహ రెడ్డి హాజరయ్యి పర్యవేక్షించడమైనది ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ, క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు అభ ఐడియాలు పోషకాహారం స్టాలు జాతీయ కీటక జనని వ్యాధి ప్రోగ్రామ్, జాతీయ కార్యక్రమంలో సంబంధించినటువంటి టీవీ ముక్తభారత్ మొదలగు స్టాల్స్ నేర్పరిచి ప్రజలకు అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు గర్భిణీ స్త్రీల నిపుణులు, చిన్నపిల్లలు, దంత సంరక్షణ వ్యాధి నిపుణులు మరియు మొదలగు వారితో వైద్య సేవలు అందించడమైనది,కార్యక్రమం మాతా శిశు సంరక్షణ మొదలగు జాతీయ కార్యక్రమముల పైన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ డాక్టర్ సౌమ్య డాక్టర్ వెంకట సుమన్ శివలత శ్రీ వ్యాధి నిపుణులు మరియు దంత వైద్య నిపుణులు బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్, నరసింహారెడ్డి సుబ్బరాయుడు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ బి. వెంగయ్య 104 ఏరియా కోఆర్డినేటర్ హరి మరియు వారి సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములయ్య మరియు వెంకటసుబ్బయ్య ఏఎన్ఎంస్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం లోని తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు స్వస్థనారి సపరివార అభియాన్ కార్యక్రమం లో భాగంగా డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ ఉచిత వైద్య శిబిరమునకు స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ అనన్య స్రీ ల వ్యాధినిపుణులు,డాక్టర్ సౌజన్య చర్మవ్యాధి నిపుణులు,డాక్టర్ జెషిత జనరల్ మెడిసిన్,సాధారణ వ్యాధులకు డాక్టర్ ఆరిఫుల్లా, డాక్టర్ రేష్మా పరీక్షించారు. ఈ కార్యక్రమం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు, సేవలు అందుతున్న విధానం పరిశీలించారు,గర్భవతులకు శ్రీమంతం చేశారు,క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహారం కిట్స్ అందచేశారు. పరీక్షల కొరకు వచ్చిన విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత,ఋతుస్రావ పరి శుభ్రత గురించి వివరించారు. అవగాహన కొరకు ఏర్పాటు చేసి న అన్ని స్టాల్స్ ను సందర్శించారు, ఈ కార్యక్రమం ను మండల అభివృద్ధి అధికారీ విష్ణుప్రసాద్ సందర్శించారు.ఇందులో160 మంది వివిధ రకాల రోగులకు చికిత్సలు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వరి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఖాజమొహిద్దీన్,కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, టి.బి సూపర్వైజర్ నాగుల నాయక్,భాగ్య,సూపర్వైజర్ శశికళ,అంగన్వాడీ సూపర్వైసర్ రమణమ్మ,గ్రామ కమ్యూనిటీ ఆరోగ్య అధికారినిలు సోమేశ్వరీ, శిరీష,ప్రసన్న, ఆరోగ్య కార్యకర్తలు,ఆశాకార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ జయప్రదం చేయండి. డివైఎఫ్ఐ

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం. చిన్ని

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం. చిన్ని కోరారు.స్వతంత్ర్య సమరయోధులు షాహిద్ భగత్ సింగ్ 119వ జయంతిని పురస్కరించుకొని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ అధ్వర్యంలో బద్వేలులో ఈనెల 29 నుండి పట్టణ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్నదని యువత పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం.చిన్ని తెలిపారు.శుక్రవారం నాడు బద్వేలులో యూటీఎఫ్ జిల్లా అధ్యకులు విజయ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యకులు విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ ను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి,క్రీడా స్ఫూర్తిని పెంచుకోవడానికి ఎంతగానో దోహదపడు తాయన్నారు .స్నేహపూర్వక మంచివాతావరణంలో టోర్నమెంటు జయప్రదం కావాలని డివైఎఫ్ఐ నాయకత్వానికి ఆయనశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.....స్వాతంత్ర పోరాట అమరుల స్ఫూర్తితో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.పోరాటాలే కాదని క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి



డివైఎఫ్ఐ క్రీడలు నిర్వహిస్తుందని అన్నారు.టోర్నమెంటు ఈనెల 29 నుండి బద్వేలు బిజీవేముల వీరారెడ్డి కాలేజీ గ్రౌండ్ లో ప్రారంభం అవుతుందని అన్నారు.ఈనెల 28 వరకు ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు చెల్లించి టీం పేర్లు నమోదు చేసుకోవాలని గెలిచిన టీం కు మొదటి బహుమతి 15,116 అని రన్నరప్ కు 10,116 అన్నారు.సంప్రదించాల్సిన నెంబర్లు. 9059414222, 7799506227, 8247236311, 9908931986, 7396810684, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి మహిళా కో కన్వీనర్ ఎస్ కే ఫాతిమా, పట్టణ నాయకులు యువరాజ్, ఎస్.కె ఖలీల్, నరసింహ, సునీల్, సుబ్రహ్మణ్యం, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకత

**- టిడిపి నేత రఘునాథ్ రెడ్డి**
**- స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** రైస్ స్మార్ట్ కార్డులతో రేషన్ సరఫరాలో పారదర్శకత సాధ్యపడుతుందని టిడిపి సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పాతపేటలోని 4వ నెంబర్ రేషన్ షాపు వద్ద లబ్ధిదారులకు రైస్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరఫరాలో పారదర్శకత నింపేందుకు కూటమి ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం స్మార్ట్ కార్డును ప్రవేశ పెట్టిందన్నారు. రేషన్ సరుకులు నేరుగా లబ్ధిదారులకు చేరేలా స్మార్ట్ కార్డు దోహద పడుతాయన్నారు. స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, నాయకులు షబ్బీర్, బాలస్వామిరెడ్డి, వీరభద్ర, మహమ్మద్, వేమాకుమార్, తెలంగాణ వలి, తదితరులు పాల్గొన్నారు.

## రేపు 'సూక్తి సుధా లహరి పుస్తకావిష్కరణ'




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు కీ. శే. డి. ఇమామ్ సాహెబ్ రచించిన 'సూక్తి సుధా లహరి' అనే గ్రంథాన్ని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 2025 సెప్టెంబర్ 28వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆవిష్కరిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఇమామ్ సాహెబ్ కుమారులు డి రమేష్ బాబు, డి రవి కుమార్, కుమార్తె డి పద్మజ ల పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సౌమ్యులు, సాహిత్య భాషాభిమానులు అయిన వైయస్సార్ కడప జిల్లా రెవెన్యూ అధికారి ఎం విశ్వేశ్వర నాయుడు, విశిష్ట అతిథిగా ప్రసిద్ధ సైకాలజిస్ట్ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, పుస్తక సమీక్షకులుగా ప్రముఖ సాహితీవేత్త, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, ఆత్మీయ అతిథులుగా మొల్ల సాహిత్య పీఠం వ్యవస్థాపకులు, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విశ్రాంత జువాలజీ అధ్యాపకులు డాక్టర్ ఎం.సి.వెంకట సుబ్బయ్య, విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ కే వెంకటసుబ్బయ్య, వైయస్సార్ కడప జిల్లా విశ్రాంత స్టెప్ సీఈవో డాక్టర్ మలిరెడ్డి రామచంద్రారెడ్డి, సభ నిర్వాహకులుగా వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి భూమిరెడ్డి స్వరూపారాణి పాల్గొంటారని అన్నారు.

## వాసవి మాతకు బంగారు ఆభరణం వితరణ



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** భక్తుడు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ శుక్రవారం స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాతకు బంగారు ఆభరణం వితరణ చేశారు. రూ. 1.05 లక్ష విలువ గల బంగారు బీడు హారాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆర్యవైశ్య సంఘం సభ్యులకు అందజేశారు. అనంతరం తోటంశెట్టి చంద్రశేఖర్ కుటుంబ సభ్యు లను శాలువతో ఘనంగా సత్కరించారు.అలాగే తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

**పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమం - ఎంపీడీవో సుబ్బారెడ్డి - ఎంపీపీ జయ చంద్రారెడ్డి**




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఎంపీపీ కోనాల జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల ఎంపీడీవో సభా భవనంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ జయ చంద్రారెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలనకు సంబంధించి అన్ని విషయాల గురించి కచ్చితంగా డేటాను సేకరించడం, దానిని ఆన్లైన్ నందు నమోదు చేయడం నుండి విషయాలను అవగాహన కల్పించడమైనది. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పంచాయతీని అభివృద్ధి ఎలా చేయాలో అని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2017 – 2030 ఫ్యూచర్ లో అభివృద్ధి చెందాలని ఉన్నతాధికారులకు తెలియజేశారని వారు గుర్తు చేశారు. కావున పంచాయతీలను అభివృద్ధి ముందుకు తీసుకెళ్లే దశలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు సూచించారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## యం. పి. డి. ఓ. ఆఫీసులో పంచాయతీల సమగ్ర అభివృద్ధి 2.0 పై శిక్షణా కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం యం. పి. డి. ఓ. ఆఫీసు నందు పంచాయతీల సమగ్ర అభివృద్ధి, పనితీరు మరియు పురోగతి 2.0 పై చింతకొమ్మదిన్నె మండలం యం. పి. డి. ఓ కుళ్లాయి బాబు అధ్యక్షతన చాకలిదిన్నె మండలం యం. పి. డి. ఓ. ఆఫీసు వారితో శుక్రవారం శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించబడింది.ఈ వర్క్‌షాప్‌లో ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన కార్యాచరణలు, నిర్వహణా విధానాలు మరియు గ్రామీణ పరిపాలనలో పారదర్శకత పెంపు పై వివరణాత్మకంగా చర్చించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధికారులు పంచాయతీ రాజ్ వ్యవస్థలో అవలంబించాల్సిన ఉత్తమ పద్ధతులు, పథకాల అమలు పై అవగాహన కల్పిస్తూ, పల్లె అభివృద్ధికి తమ వంతు పాత్రను నిర్వర్తించాల్సిన బాధ్యతను గుర్తు చేశారు.ఈ శిక్షణా కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులకు మరింత స్పష్టతను అందించడంతో పాటు గ్రామీణ అభివృద్ధికి దోహదపడేలా మారిందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా మెకానికల్ విద్యార్థుల జాతీయ సదస్సు యంత్ర 2025




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం యందు మూడు రోజుల విద్యార్థుల జాతీయ సదస్సు యంత్రా 2కె25ను ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ప్రభాస్ రంజన్, డిప్యూటీ జనరల్ మేనేజర్, యురేనియం కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్, తుమ్మలపల్లి, వసంత్ కుమార్, న్యూటెక్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పులివెందుల మరియు వి. అజయ్ తేజ, అసిస్టెంట్ సెక్రటరీ, గ్రేడ్ 1, విశాఖపట్టణం పోర్ట్ అథారిటీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.విష్ణు వర్దన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం శేష మహేశ్వరమ్మ, మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు మరియు రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 500 విద్యార్థులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో నెక్స్ట్ జనరేషన్ రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు ఆటో డెస్క్ ఫ్యూజన్ 360 3 డి ప్రింటింగ్ కు సంబంధించి విద్యార్థులకు మూడురోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు అని తెలిపారు. ముఖ్య అతిథి ప్రభాస్ రంజన్ మాట్లాడుతూ మానవుని జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్ జిపిటి యొక్క ప్రాముఖ్యతను మరియు విజయ్ తేజ కళాశాల పూర్వపు విద్యార్థిని అని తన అనుభవాలను మరియు కష్టపడి స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎంతటి విజయాన్ని అయినా సాధించగలం అని అలాగే తను చదివే సమయం లో ఎన్ని కష్టాలు పడ్డాడో విద్యార్థులకు వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, అతిథులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభించిన అఖిలభారత పాఠశాలల పండుగ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు నేడు అఖిలభారత పాఠశాలల పండుగను ఘనంగా ప్రారంభించారు. యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ వారు అఖిలభారత పాఠశాలల పండుగను పులివెందులలోని ఐఎస్ఐపి ఆవరణలో ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలాగే ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ ఎస్ ఎన్ కుమార్ గుప్తా అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ భారతదేశంలో యుఎస్ఓ లాంటి ఎన్జీవో సంస్థలు పిల్లల్లో దేశవ్యాప్తంగా ఉన్న సృజనాత్మకత నైపుణ్యాలు తార్కిక నైపుణ్యాలు విద్యార్థి సమగ్ర సంపూర్ణ వ్యక్తిత్వానికి అవసరమైన అన్ని రకాల అవకాశాలను అందించడంలో సఫలీకృతం అవుతున్నారని ప్రశంసించారు. వాటిలో భాగంగా ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమార్ గుప్తా మాట్లాడుతూ యుఎస్ఓ జాతీయస్థాయి పోటీలను ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకించి పులివెందులలో నిర్వహించడం ఇక్కడి ప్రాంతా చిన్నారులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఒక గొప్ప వేదిక గాని ప్రశంసించారు. అలాగే విద్యార్థులు కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ఒక విద్యార్థికి కావాల్సిన అన్ని నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా ఈ పోటీ ప్రపంచంలో విజేతగా నిలుస్తారని తెలిపారు . అనంతరం సెక్రటరీ జనరల్ నీనా జైన్ మాట్లాడుతూ యుఎస్ఓ ఆంధ్రప్రదేశ్లో ఈ పోటీలు నిర్వహించడం ద్వారా దక్షిణ భారత దేశంలో చిన్నారులను అన్ని పోటీ పరీక్షలు కావాల్సిన నైపుణ్యాలతో పాటు వారిలో క్రమశిక్షణ పెంపొందుతుందని అలాగే ఈ కార్యక్రమంలో పది రాష్ట్రాల నుంచి దాదాపు 158 మంది చిన్నారుల పాల్గొని ఒకే ఆవరణలో చిన్నారులందరు ఉండటం ద్వారా వారి వారి రాష్ట్ర యొక్క సంస్కృతులను అలవాట్లను అందరూ అర్థం చేసుకొని పరస్పరము సహకరించుకుంటూ భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ సిద్ధాంతాన్ని ప్రతిబింబించేటటువంటి సంస్కృతికి అలవాటు పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఓ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అయినటువంటి దాసరి భాను ప్రకాష్ సునీల్ కుమార్ .. వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ విజయ్ కుమార్ మిశ్రా నిఖిల్ , రాజేష్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని అలంకారంలో అమ్మవారి దర్శనం

### తోట ఉత్సవంలో భక్తుల సందడి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో వల్లూరు లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఐదవ రోజు శుక్రవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, సాయంత్రం జగన్మోహిని దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, తోట ఉత్సవంలో భాగంగా అమ్మవారిని దర్శిం చుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజర య్యారు, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## శ్రీభవాని దేవిగా అలంకరణ

### ఆర్యవైశ్య అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత, శ్రీభవాని దేవిగా భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. అర్చకుడు ఇంద్ర కంటి ప్రసాద్ శర్మ అమ్మవారికి విశేష పూజ లు చేశారు. అలాగే మహిళా మండలి ఆధ్వ ర్యంలో వాసవిమాతకు ఐదు రకాల హారతు లు ఇచ్చారు. ప్రతి రోజు వివిధ దేవతా అవతారాల్లో అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వివరించారు.

## శ్రీ వన విహారినీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవ స్థానమునందు, దేవస్థానం అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు,కార్యదర్శి సుంకు సురేష్ బాబు,కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు,యువజన సం ఘం అధ్యక్షులు యాదాళ్ళ వెంకటసుబ్బ య్య, మహిళా మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు వైభవంగా నిర్వహి స్తున్నారు. శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం శ్రీ వన విహారిణి దేవి అలంకారంతో అమ్మవారు భక్తు లకు దర్శనం ఇచ్చారు. ఈరోజు అమ్మవారి ఉభయ దాతలు క్రీ.శే.సుంకు రాజే శ్వరమ్మ జ్ఞాపకార్థం సుంకుసుబ్బారావు(ప్రొద్దుటూరు),సుంకు సురేష్ బాబు వీరి ధర్మపత్ని వరలక్ష్మి, దుగ్గిశెట్టి గురవయ్య ధర్మపత్ని సత్యనారాయణమ్మ ,సుంకు సుబ్బరాయుడు ఉమాదేవి.కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బన్నూరు కృష్ణ మూర్తి, ముచ్చర్ల శేషయ్య, పబ్బతి నాగేశ్వరరావు,సుంకు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా దేవి అలంకరణలో అమ్మవారు




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** శ్రీ ఈశ్వరీ దేవి మఠంలో శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవములు జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠము మఠా ధిపతులు శ్రీశ్రీశ్రీ వీరశివకుమారస్వాములవారి ఆధ్వర్యంలో ఘనంగా జరుగు తున్నాయి. శుక్రవారము శ్రీ లలితాదేవి అలంకరణ లో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలు యెలిశెట్టి రామయ్య సుబ్బరత్నమ్మ వీరి కుమారులు యెలిశెట్టి ఆంజ నేయులు సుజాత గార్లు వీరి కుటుంబ సభ్యులు వినాయక షామియానా సప్లయర్స్, ఎల్.ఇ.డి, యర్రగొండపాళెం. శ్రీ యెలిశెట్టి గురుప్రసాద్, లక్ష్మిదేవి వీరి కుమారులు, బ్రహ్మంగారిమఠము. రాత్రి పంచమ అఖండస్థాపనము. నిర్వహించినట్లు దేవదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి బి.వి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు కరెన్సీ నోట్లతో లక్ష్మీదేవి అలంకారములో

### దాదాపుగా 4 లక్షల రూపాయలతో

### అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన దేవస్థానకమిటీ..

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అమ్మవారి అలంకరణ..



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలసి ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు శరన్న నవరాత్రుల సందర్భంగా ఐదో రోజు కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలం కరించిన శ్రీలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. దేవీ నవరా త్రులలో ప్రత్యేక ఆకర్షణగా నిలబడాలని సద్విితీయశ్రమతో లక్షల రూపా యలు వేచించి ప్రత్యేకంగా కరెన్సీనోట్లను అమ్మవారి మంటపములో అలంక రణతో పాటు తోరణాలు ఏర్పాటు చేసి లక్ష్మీదేవి అలంకారం చేసినట్లువీరభద్ర స్వామి దేవస్థానం ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్ అధ్యక్షుడు దేవతి సురేంద్ర ఉపాధ్యక్షుడు వద్లపూడి నాగభూషణం తిరువీధి లక్ష్మణరావు ఓబుల్ సిటీ చిన్న సుబ్బరాయుడు జాయింట్ సెక్రెటరీ చిప్పగిరి ఆంజనేయులు దేవతి సుధాకర్ కమిటీ సభ్యుల సహకారముతో నేడు అమ్మ వారికి కరెన్సీ నోట్లతో అలంకరించేందుకు సహాయ సహకారాలు అందిం చారని ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజు ఉభయ దాతలుగా కత్తి రాజా గారి శ్రీనివాసులు వీరి ధర్మపత్ని సుజాత కుమారులు సుదర్శన్ చరణ్ వారు సహకారం అందించారన్నారు. ప్రత్యేక మొబైల్ తాతలను దేవస్థానం కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలు నడుము దేవస్థానంలో ఆహ్వానించి వారికి దేవస్థానం సన్నిధిలో ప్రధా న అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు అనంతరం దేవస్థానం కమిటీ సభ్యులు వారిని గౌరవ మర్యా దలతో శాలవాకప్పి సత్క రించి ప్రసాదాలను అంద జేశారు. అనంతరం పలు వురు ఉభయ దాతలను ఆహ్వానించి వేదపండితుల మంత్రాచాల నడుమ పూ జాది కార్యక్రమాలు నిర్వ హించారు అనంతరం వా రికి మంగళ హారతులతో పాటు సన్మానించి తీర్థప్ర సాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకు నేందుకు చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని కరెన్సీ నోట్లతో అలంకరించిన దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు మదుల పల్లె సత్యం శ్రీనివాసులు బెస్తమల్ల శివశంకర్ ఓలేటి వెంకటరమణ పేరూరు నాగ పనీంద్ర సొల్లేటి సుబ్బరాజ ఇమ్మడిశెట్టి నరసింహారావు జగదీష్ మధుల్లపల్లి హర్ష ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో పార్వతీదేవిగా వాసవీ మాత అలంకారం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం ఐదవ రోజు మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల నందు మధ్యాహ్నం తోటోత్సవం దేవీ వన విహారిణి అలంకారం, రాత్రి పార్వతీదేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నవ మూలికలతో శ్రీ వనస్పతి హోమము, శ్రీ వాస్తు హోమము, శ్రీ ఆవాహిత దేవతా హోమము, ధన్వంతరి హోమము, శ్రీ వాసవీ మాత మూల మంత్ర నిత్య హోమం, ధన్వంతరి యంత్రార్చన, రాత్రి దీక్షా హోమము, శ్రీ వాస్తు యంత్రార్చన, స్వర్ణ చక్రమేరువుకు పుష్పాలతో అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం తోటోత్సవం సందర్భంగా దేవీ వన విహారిణి దేవి అలంకారం, రాత్రి బిల్వ వృక్షనివాసిని పార్వతీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవి అలంకారం**




స్థానిక రామేశ్వరం లో సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్టితమైన ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఐదవ రోజు శుక్రవారం పార్వతీదేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం అభిషేకాలు, సాయంత్రం కుంకుమార్చన, ఉదయం స్వామి మరియు అమ్మ వారికి పంచామృతాభిషేకము కార్యక్రమములు ప్రసాద వితరణ నిర్వహించడంతో పాటు సాయంత్రం పార్వతీ దేవి అలంకారం నిర్వహించారు.

**రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవి అలంకారం**



స్థానిక పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం శ్రీ లలితా లక్ష్మి హోమము, సాయంత్రం నవావర్ణ యంత్రారాధన, రాత్రి లలితాదేవికి శ్రీదేవి వన విహారిణి (పార్వతీ) దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**వైష్ణవీ దేవిగా దర్శనమిచ్చిన చాముండేశ్వరి అమ్మవారు**



స్థానిక వైఎంఆర్ కాలనీలో వున్న అవధూత దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్య నారాయణ స్వామి ఆలయంలో చాముండేశ్వరి అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం వైష్ణవి దేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించి, సాయంత్రం అమ్మవారికి వైష్ణవి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**మహాలక్ష్మి అమ్మవారికి మోహినీ వన విహారిణి దేవి అలంకారం**



దసరా ఉత్సవాలలో భాగంగా స్థానిక పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆ ల య ం ల ో సోమవారం నుండి అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్ర వారం ఉదయం ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి మోహినీ వన విహారిణి దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భం గా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మునిసిపల్ కమిషనర్ దంపతులు

### సాదరంగా ఆహ్వానించిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు

### ప్రత్యేక పూజలు జరిపించి సన్మానించిన అధ్యక్షుడు కొండపల్లి సుబ్బారావు



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బద్వేల్ పట్టణంలో వెలిసియున్న అమ్మవారి శాల యందు శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి అమ్మవారు ని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ దంపతులు లను ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు వర్తక సంఘం కమిటీ సభ్యులు కమిషనర్ దంపతులను సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానించి వారిని అమ్మవారి సన్నిధిలో ప్రధాన పురోహితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి పురోహితుల ఆశీర్వచనాలతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మున్సిపల్ కమిషనర్ దంపతులను అమ్మవారి సన్నిధిలో పట్టు శాలవతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండపల్లి సాయికుమార్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దసరా పండుగ సీజన్ ను ఆసరాగా చేసుకుని ప్రజల వద్ద నుండి అధిక టికెట్ రేట్లు పెంచి వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.శుక్రవారం నాడు జిల్లా రవాణా శాఖ కార్యాలయం నందు కార్యాలయ పరిపాలన అధికారి ప్రకాష్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా లోని ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలు సాధారణ రోజులలో ఒక ధర,పండుగ సీజన్ లలో ఒక ధర ను పెట్టీ డిమాండ్ ను పట్టి బస్సు టికెట్ ధరలను అమాంతంగా పెంచి ప్రజల వద్ద అధిక టికెట్ ధరలు పెట్టీ డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.రెండు వేల రూపాయల నుండి ఐదు వేల వరకు టికెట్ ధరలు పెడుతున్నారని అన్నారు.ముఖ్యంగా జిల్లా లో బెంగుళూరు,చెన్నై,హైదరాబాద్,విజయవాడ లకు ప్రజలు ఎక్కువ ప్రయాణాలు సాగిస్తుంటారని అన్నారు.ఈ పండుగ పూట సాధారణ మధ్యతరగతి కుటుంబం బస్సు ప్రయాణం చేయాలంటే వేళల్లో డబ్బులు పెట్టీ సొంత ఊర్లకు రావాల్సి వస్తుందని అన్నారు.బహిరంగంగా ప్రైవేటు ట్రావెల్స్ ఆన్లైన్ లో డబ్బులు ఎక్కువ చూపెట్టి వసూలు చేస్తున్నా రవాణా శాఖ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు.అలాగే సుదూర




ప్రాంతాలకు బస్సులు లో ఇద్దరు డ్రైవర్లు ఉండాలని కానీ సింగిల్ డ్రైవర్ నే సర్వీసు రూటుకు పంపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అన్నారు.గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.రవాణా శాఖ అధికారులు రెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని అన్నారు.పండుగ సీజన్ లో అధిక టికెట్ రేట్లు పెంచి వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటి పై తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# బాలకృష్ణ తక్షణమే జగన్ మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి

### వైస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు శివరామ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజానికి సిగ్గుచేటని కోట్లాది మంది పేదలకు మంచి చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి మాకు దైవ సమానమన్నారు.ఎన్టీఆర్ కుటుంబ సభ్యులపై మాకు గౌరవం ఉండేదని బాలకృష్ణ వ్యాఖ్యలతో మాకు వారి పట్ల ఉన్న గౌరవం పోయిందన్నారు. ఏనాడైనా .. ఒక్క పథకానికైనా చంద్ర బాబు ఎన్టీఆర్ పేరు పెట్టారా అని కనీసం ఏనాడైనా ఆ ఆలోచన చంద్ర బాబుకు వచ్చిందా అని ఎద్దేవ చేశారు. తండ్రిని వెన్నుపోటు పొడి చిన చంద్ర బాబు నాయుడు పంచగాసే నువ్వు కృష్ణ జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టిన మహా మనిషి జగన్ మోహన్ రెడ్డి పైననా నువ్వు మాట్లాడేదని, ఐదేళ్లలో మీ సినిమాలకు అడ్డు చెప్పలేదని. చంద్రబాబు నాయుడు హయాంలో ఆరోగ్యశ్రీ కింద మీ బసవతారకం ఆసుపత్రికి బకాయిలు పెడితే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత మీ ఆసుపత్రి బకాయిలు చెల్లించినందుకా జగన్మోహన్ రెడ్డిని మాట్లాడేదన్నారు.మంచి చేసిన వారిని తూలనాడటం బాలకృష్ణకు అలవాటె నని బెజవాడ సాక్షిగా మోదీ తల్లిని తిట్టి...మళ్లీ వాటేసుకున్న వ్యక్తి బాలకృష్ణ అన్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని సభలో అసలు సంబంధంలేని చిరం జీవిని కూడా తూలనాడారన్నారు .సభకు వచ్చే ముందు బాలకృష్ణకు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేయాలని చిరంజీవిని తూలనాడినా.. కనీసం ఖండించలేని స్థితిలో జనసేన మంత్రులు,ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు.మంత్రి కందుల దుర్గేష్ కనీసం బాలకృష్ణ వ్యాఖ్యలను వ్యతిరేకించలేక పోయారని. వైఎస్సార్ , జగన్ వల్ల మీకు, మీ కుటుంబానికి జరిగిన మేలును గుర్తు చేసు కోవాలని. ప్రజలు అయితే రాళ్లతో కొట్టి బహిష్కరిస్తారని ఆయన ధ్వజమెత్తారు.

# పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

### గ్రామ అభివృద్ధి వనరులపై అవగాహన – సమగ్ర అభివృద్ధి దిశగా పిఏఐ 2.0 – ఎంపీడీవో రఘురాం..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంచాయతీ పురోగతి సూచిక (పిఏఐ 2.0) పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం వల్లూరు మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో శుక్రవారం నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ అధికారి రఘురాం తెలిపారు,ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మరియు మండల స్థాయి డేటా వాలిడేషన్ కమిటీ సభ్యులు (అనగా మండల స్థాయి అధికారులు) పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పిఏఐ 2.0 పై అవగాహన అన్నారు, ఇందులో భాగంగా, ప్రతి గ్రామంలో ఆదాయం పై, వనరులు ఎలా వినియోగించబడుతున్నాయి, నీటి వసతి, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంబంధిత సదుపాయాలు, వ్యర్థాల నిర్వహణ, విద్యా, సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై



సమగ్రంగా వివరించారు, పిఏఐ 2.0 ద్వారా ప్రతి పంచాయతీకి ప్రత్యేకంగా విశ్లేషించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీధర్, విద్య, మెడికల్, అగ్రికల్చర్, ఉపాధి, వెలుగు, అంగన్వాడి, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, ఇంజనీరింగ్ తదితర అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు..

# మైదుకూరు పోలిటెక్నిక్ కళాశాలకు సొంతభవనం నిర్మించండి

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని, సొంత భవనం లేక విద్యార్థులు కళాశాలలో చేరాలంటే ఇబ్బంది పడుతు న్నారన్నారు. అసెంబ్లీలో కళాశాల గురించి మాట్లాడిన అయన 540 మంది విద్యార్థులు చదువుకోటానికి అవకాశం ఉన్న కళాశాల సొంత భవనం లేక పోవడం వలన 120 మందికే పరిమితమయ్యారని. కారణం సొంతభవనం లేక పోవడం వలన కళాశాలలో సరైన ఉపాధ్యాయులు ఉంటారో లేదో అనే నమ్మకంతో ఎవరు చేరడం లేదన్నారు. కావునా వెంటనే పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాలకు సొంత భవనం నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ మూలంగా మంత్రి గారిని కోరారు.



# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు

### డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఇండిపెండెంట్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ మరియు ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ తెలిపారు. పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శుక్రవారం ఆయన ఆలయ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారం ఇతర కార్యక్రమాలు తొలగించే కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు పిచ్చి మొక్కలు, గడ్డి మొక్కలు నివారణకు తమ ఫౌండేషన్ నిధులు ఖర్చు చేసి మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో గతంలో కూడా ఎన్నోసార్లు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించారు. పరిసరాలు పరి శుభ్రత పట్ల తమ ఫౌండేషన్ తరపున పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ,గడ్డి మొక్కలు వీటిని తొలగించేందుకు తాను తయారు చేసిన సూర్య మిత్ర సేంద్రియ మందును పిచికారి చేయించడం జరిగిందన్నారు ..

### రైతులకు సూర్యమిత్ర మందులు పంపిణీ.




పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో చిన్న రంగాపురం రైతులు పలువురికి తాను తయారుచేసిన గోమూత్ర ఆధారిత సూర్యమిత్ర మందును రైతులకు ఉచితంగా డాక్టర్ రామిశెట్టి శివశంకర్ అందజేశారు .ఈ మందు వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మొక్కలు ఎదుగుదలకు అలాగే చీడపీడల నివారణకు ఇది ఎంతగానో పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆలయ ఈవో కెవి రమణ, ఆలయ ప్రధాన అర్చకులు సోమయ్యపల్లి కృష్ణ రాజేష్ శర్మ, డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆఫీస్ ఇంచార్జ్ ప్రణీత్ సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్, ఆలమూరు రమేష్, విజయ్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి 200 రూపాయలు అపరాధ రుసుము



ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏ పి ఓ ఎస్ ఎస్) ద్వారా 2025-2026 విద్యా సంవత్సరనకు సంబంధించి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి 200 రూపాయలు అపరాధ రుసుముతో తేది. 31.10. 2025 వరకు పొడిగించమైనదని సందాలకులు ఆంధ్రప్రదేశ్ విద్యాపీఠం అమరావతి గుంటూరు వారు తెలియజేసి యున్నారు. అర్హత మరియు ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరడమైనది. 14 సంవత్సరములు నిండిన వారు ఎవరైనా పదవ తరగతి నందు అడ్మిషన్ పొందవచ్చును. 15 సంవత్సరములు నుండి పదవ తరగతి పాసైన వారు ఎవరైనా ఇంటర్మీడియట్ నందు అడ్మిషన్ పొంది ఒక్క సంవత్సరంలోనే ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొనవచ్చును. అభ్యర్థులు స్వయంగా ఇంటర్నెట్/ మీసేవ / ఏపీ ఆన్లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తు తో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను ఎంపిక చేసుకున్న స్టడీ సెంటర్ నందు అందజేసి దరఖాస్తులను నిర్ధారణ చేయించుకోవలెను. జిల్లా లేదా రాష్ట్రస్థాయిలో నిర్ధారణ అయన తర్వాత అభ్యర్థి ఫోన్ నెంబర్ కు వచ్చిన మెసేజ్ ఆధారంగా అభ్యర్థి స్వయంగా ఆన్లైన్ ద్వారా అడ్మిషన్ ఫీజు చెల్లించవలెను. అడ్మిషన్ పొందిన వారు స్టడీ సెంటర్లలో వారు సెలవు దినములలో నిర్వహించు 30పి.సి.పి తరగతులకు హాజరు కావలసి ఉంటుంది.అదనపు సమాచారం కొరకు వెబ్సైట్ను లేదా మీకు సమీపంలోని ఓపెన్ స్కూల్ స్టడీస్ సెంటర్లో కానీ జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో గాని సంప్రదించవలసినదిగా శ్రీ ఎస్ షంషుద్దీన్ , జిల్లా విద్యాశాఖ అధికారి, తెలియజేశారు

## వివాహ వేడుకలలో ఎంపీ అవినాష్ రెడ్డి, వైసిపి శ్రేణులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణానికి చెందిన మెకానిక్ ఇలాహి కుమారుడు ఫిరోజ్ వివాహ వేడుకలు పట్టణంలోని వి.జె.ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మెకానిక్ ఇలాహి ఆహ్వానం మేరకు వివాహ వేడుకలకు ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన దంపతులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనదని తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డుకౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్ ఓ.రసూల్, మైనారిటీ నాయకులు నూరుల్లా, కొంగనపల్లి మురళి, చంద్రమౌళి, సుబ్బయ్య, రమేష్, రాజు, కోడిగుడ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వై.వి.యు.లో నృత్య, సంగీత కోర్సులలో ప్రవేశాలు

డాక్టర్ టి. లక్ష్మీప్రసాద్

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వ విద్యాలయం లోని లలిత కళల శాఖ ఆధ్వర్యంలో కూచిపూడి, కర్నాటక సంగీతం, కీబోర్డు, సర్టిఫికెట్ కోర్సుల్లో రెండో విడత ప్రవేశాలను ఈ నెల 29వ తేదీ నుంచి ప్రారంభించినట్లు డైరక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డా.టి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. ప్రవేశాల ప్రక్రియ అక్టోబర్ 18 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. పదేళ్ళు వయసు నిండిన వారి నుంచి తర్వాత ఏ వయసు వారైనా ఈ కోర్సుల్లో చేరవచ్చని చెప్పారు. వివరాలకు www. edu.inను సంప్రదించాలని సూచించారు. అలానే 9032595101 నెంబరుకు ఫోన్ చెయ్యవచ్చన్నారు. సంగీతము, శాస్త్రీయ, కూచిపూడి నృత్యం, కీబోర్డ్ పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు ఉద్యోగులు, కళాకారులు ప్రవేశాలు పొందవచ్చని, తరగతులు సాయంత్రం సమయంలో ఉంటాయన్నారు.

## కడప రిమ్స్‌లో న్యాయ విజ్ఞాన సదస్సులు



**కడప రిమ్స్, మేజర్‌న్యూస్:** జిల్లాలో న్యాయ సేవలపై అవగాహన కల్పించే దిశగా మరో కీలకమైన అడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు, కడపలోని రిమ్స్ ఆవరణలో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రం, జిల్లా బాల భవిత కేంద్రం మరియు మానసిక ఆరోగ్య సంస్థల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు డాక్టర్ సి.యామిని, చైర్మన్-కమ్-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కమ్-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మార్గదర్శ కత్వంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలలోపు పిల్లలలో పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలు, మానసిక వైకల్యాలు ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సదుపాయాలపై వివరించారు. న్యాయ సేవల పరంగా నాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నాల్సా) ప్రవేశపెట్టిన క్రింది పథకాల గురించి సదస్సులో చర్చించబడింది. బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం - 2024, మానసిక అనారోగ్యం మరియు మేధో వైకల్యం గల వ్యక్తుల కొరకు న్యాయ సేవలు పథకం - 2024, ఇలాంటి సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులు సూచించారు. అలాగే వికలాంగుల హక్కుల చట్టం - 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం - 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం - 2014 వంటి చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలకు అత్యవసర సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నెంబర్లు కూడా ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయబడ్డాయి, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్: 15100, చైల్డ్‌లైన్: 1098, దివ్యాంగజన్ హెల్ప్‌లైన్: 14456, ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది శాంత, వైద్యులు, సిబ్బంది, తల్లిదండ్రులు, పిల్లలు, మానసిక వైకల్యం గల వ్యక్తులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌బివిఆర్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

### 49 విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకం

### హర్షం వ్యక్తం చేసిన బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితీష్ రెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీ విజయ వేముల వీరారెడ్డి విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులుగా ఇబ్బందులు పడుతున్న యువతను ప్రభుత్వఉపాధ్యాయులగా నియామకం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షలలో శ్రీ బిజివేముల వీరారెడ్డి విద్యాసంస్థలలో అభ్యసించిన విద్యార్థులు అధికారులు నిర్వహించిన పరీక్షలలో హాజరై జిల్లా స్థాయిలోనే దాదాపుగా వివిధ రకాల ఉపాధ్యాయుల పోస్టులలో 49 మంది విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు బిజివేముల వీరారెడ్డి ఎంతో దృఢ సంకల్పముతో నిరుపేదలైనటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలని సంకల్పముతో జిల్లా స్థాయిలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువును అభ్యసించేందుకు తక్కువ ఫీజులతో ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలనే ఆశయంతోనే బద్వేల్ పట్టణంలో శ్రీ విజయముల వీరారెడ్డి విద్యాసంస్థలను స్థాపించారని ఇక్కడ గతంలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానంలో అనేక ప్రభుత్వ ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని ఇందుకు గర్వకారణం విద్యాసంస్థలు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు లెక్చరర్స్ కాలేజీ సిబ్బంది ఒక ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన చేయడం వల్ల బద్వేల్ లోని ఎస్‌బీవిఆర్ విద్యాసంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వచ్చిన వెంటనే డిఎస్సి పరీక్షలను విడుదల చేసి ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పిన హామీ మేరకు ప్రస్తుత కూ టమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే డీఎస్సీ పరీక్షలను నిర్వహించి వేల మందికి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి విద్యాశాఖ ఐటీ మంత్రి నారా లోకేష్ యువత ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగాలు రాగా ఇబ్బందులు గురవుతున్నారని వారికి ఎలక్షన్లో ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించడం కూటమి ప్రభుత్వానికి ఘనత దక్కుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఎస్‌విబీవిఆర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 49 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో స్కూల్ అసిస్టెంట్ 16, ఎస్.జి.టి 23, పీ.ఈ.టి 9, హిందీ పండిట్ గా ఒకరు ఎంపికయ్యారు. కడప జిల్లాలో అత్యధిక ఉద్యోగాలు సాధించి ఈ మెగా డిఎస్సీ ద్వారాఎస్‌విబీవిఆర్ విద్యా సంస్థల విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు. జిల్లా చరిత్రలోనే అత్యధిక మంది టీచర్లను అందించిన ఘనత ఎస్.బి.వి.ఆర్ సొంతం చేసుకుందిఅని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిఇంతటి ఘనతను సాధించిన ఎస్ బి వి ఆర్ విద్యార్థులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు..

## బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిది

రాజశేఖర్ రెడ్డి పుణ్యాన, మెంటల్ సర్టిఫికెట్‌తో కాల్పుల కేసు నుంచి బయటపడ్డావు ఆ కృతజ్ఞత కూడా లేకుండా సైకో లాగావాగుతున్నావు
వైసిపి నాయకులు మండిపాటు




**పులివెందుల, మేజర్‌న్యూస్:** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానవత్వంతో ఆలోచించే నువ్వు అఖండ సినిమా టికెట్ ధరల కోసం మీరు ప్రత్యేకంగా జగన్ ని కలుస్తా అని వర్తమానం పంపించిన కూడా చంద్రబాబు సొంత ఇంటి మనిషి ఆయన నాతో కలిస్తే మీ కుటుంబాల మధ్య మనస్పర్ధలు వస్తాయి అని మీకు కావాల్సిన పని చేసిన ఘనత జగన్ దిమీ నాన్నగారు ఎన్టీఆర్ గురించి ఆలోచించి ఆయన పేరు చిరస్థాయిగా ఉండాలనే ఒక జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టారు, చేసిన మంచిని మరిచి ఇష్టమొచ్చినట్లు మాట్లాడే నువ్వు నిజమైన సైకో అని పులివెందుల వైసీపీ నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు బాలకృష్ణ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా పత్రికాత్మకంగా వారు మాట్లాడుతూ నువ్వు ఛైర్మెన్‌గా ఉన్న బసవతారకం ఆసుపత్రికి కూడా రాజకీయాలు పక్కనపెట్టి మరీ సీఎంఆర్ ఎఫ్ నిధులు బకాయిలు లేకుండా చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిది, అలాంటి మంచి మనిషిని తూలనాడటానికి నీకు నోరు ఎలా వచ్చింది జగన్ అసెంబ్లీకి వస్తే ఎక్కడ మీ ఆగడాలు, మోసాలు ప్రజలకు తెలుస్తాయో అని ఆయనను అసెంబ్లీకి రానివ్వకుండా నాటకాలు ఆడుతూ అసెంబ్లీలో డ్రామాలు చేస్తున్నారు. చిరంజీవిని బాలకృష్ణ అవమానించిన కూడా నోరు ఎత్తి ఖండించలేని దయనీయ స్థితితో పవన్ కళ్యాణ్ పార్టీ కేడర్ ఉంది, ఈ కూటమి ప్రభుత్వం లో మిత్ర పక్షాలకు కూడా మాట్లాడే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లేకుండా పోయాయి, అప్పట్లో మహిళలను కించపరిచేలా అవమానకరంగా మాట్లాడి, ఇప్పుడు అసెంబ్లీలో కూడా చెత్తవాగుడు వాగుతూ అన్నింటికీ మెంటల్ సర్టిఫికెట్ సాకుగా చూపే నువ్వు ఇకనైనా బుద్ధిగా మాట్లాడితే బాగుంటుంది ఇంకోసారి పునరావృతం కాకుండా ఉంటే మంచిది అని వైసీపీ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, కోఆప్షన్ చంద్రమౌళి, బలిజ సంఘం నేత హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెంలో మహిళలకు వైద్యశిబిరం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజుపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్ నందు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య శిభిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ముంధుగా ఈ కార్య క్రమాన్ని స్థానిక సర్పంచ్ రామ కృష్ణారెడ్డి డా. సాయితేజ ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య వంతమైన మహిళలు శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో అందరు కలిసి ప్రతిజ్ఞ చేసారు.ఈ శిభిరం లో అధిక రక్తపోటు,మధుమేహం,క్యాన్సర్ లక్షణాలు గుర్తించడం గర్భిణులు కి,బాలింతలకి పరీక్షలు జరిపి,మందులు అందచేసి,చిన్నపిల్లలకి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగినది. గర్భవతులకు అంగన్వాడీ సిబ్బంది వైద్యాధికారి సాయి తేజ ద్వారా పోషకాహారం అందించారు.ఈ నెల 29 తేదీన కలసపాడు పిహెచ్‌సిలో మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేయడము జరుగుతోందని, అన్ని రకాల వైద్యనిపుణులు వస్తారని అని డా.శైలజ, సాయి తేజ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మీ, ఏఎన్ఎం నూర్జహాన్, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, 104 డియో ఓ.పద్మ, ఆశాలు పాల్గొన్నారు.

## పంచాయతీ పురోగతి సూచిక మీద శిక్షణ కార్యక్రమం



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని ఎంపీటీ సీలకు సర్పంచులకు కార్యదర్శులకు వీఆర్వోలకు ప్రభుత్వ అధికారులకు పం చాయతీ పురోగతి సూచిక మీద శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో మహబూబ్ బీ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఉప మండల అధ్యక్షు డు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పాలని ఉద్దేశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి పడిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాము ఎంఈఓ డాక్టర్ సాయి తేజ, సర్పంచులు శివలీల, వెంకటేశు, సంజీవ్‌రాజ్, వెంకటయ్య. ఎంపీటీసీలు రమేష్, ముంతాజ్ బేగ్ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



బద్వేల్ పట్టణంలో మహాలక్ష్మి దేవస్థానంలో ఐదవ రోజు సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



బద్వేల్ పట్టణంలో శ్రీ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ఐదవరోజు సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



బద్వేల్ పట్టణంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలలో సందర్భంగా 5వ రోజు దుర్గాదేవి అలంకారంతో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు.

# శ్రీలలితాదేవి ( తోటోత్సవం) అలంకారంలో వాసవి మాత

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీలలితా దేవి(తోటోత్సవం) అలంకారంలో భక్తుల దర్శమించారు. దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన దువ్వూరులో వెలిసి ఉన్న అమ్మవారి శాలలో ఐదవ రోజు శుక్రవారం శ్రీ వాసవి కనికా పరమేశ్వరి దేవీ ఆలయ అర్చకులు గొల్లపిన్ని లక్ష్మీ నరసింహమూర్తిశర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, పూజా జపాదయం, చండి పారాయణం, మహానివేదన మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించి శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత మూలవిరాట్ సూక్త, శ్రీసూక్త ప్రకారంగా పంచామృత అభిషేకాలు, నూతన వస్త్ర లంకరణ, పుష్పమాల అలంకరణ నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఉభయ దాతల ఆధ్వర్యంలో అమ్మవారికి అష్టోత్తర సహస్రనామ, కుంకు మార్చన, నివేదన, మహామంగళహారతి సమర్పించడం జరిగింది. నవరాత్రుల సందరరేగా దువ్వూరు మండలంలోని ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అర్చకులు నిర్వహించే పూజా కార్యక్రమాలను తనివి తీరా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి, లోకమంతా చేసే శ్యామలంగా శ్రీలలితా దేవి ( తౌటొత్సవం) అలంకారంలో గజిపీఠాన్ని అలంకరించి చిరునవ్వులు చిందిస్తున్న శ్రీ వాసవి మాత ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలతో ప్రజలందరూ వర్ధిల్లాలని మనసూర్తేగా అమ్మవారిని వేడుకున్నారు. ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి గీతాలను భక్తితో ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయమంతా వాసవి మంత్రంతో మార్మోగింది. నవరాత్రులలో ఐదో రోజు రాత్రి వాసవి కన్యకా పరమేశ్వరి దేవి, శ్రీ లలితా దేవి (తోటౌత్సవం) అలంకారంలో ప్రత్యేక ఆకర్షణలో చిరునవ్వులు చిందిస్తూ ముగ్ధమనోహర రూపంలో ఆలయానికి వచ్చిన భక్తులను ఆకర్షించింది. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆరవేటి సుబ్బారావు తెలిపారు.. కార్యక్రమంలో ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన వికసిత ఫౌండేషన్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బత్తల ముబారక్ సహకారంతో శుక్రవారం మండలంలోని ఓల్డ్ అమృత నగర్‌లో నివాస ముండే రిల్ల నాగలక్ష్మి కుటుంబానికి ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులు, 25 కేజీల రైస్ ప్యాకెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి, జాషువా, సభ్యులు సుబ్బయ్య , ఆనంద్, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.




# అనాథ శవానికి మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు వెంకటయ్య అనే వృద్దుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి 3 రోజులు బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం సాయంత్రం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మైదుకూరు మున్సిపల్ కమిషనర్‌గా వైరంగస్వామి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపల్ కమిషనర్ గా వై.రంగస్వామి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులు రెడ్డి బదిలీపై వెళ్లడంతో రంగస్వామిని ఇక్కడికి బదిలీ చేశారు. గతంలో కూడా రంగస్వామి మైదుకూరు మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు.



# పంచాయతిపురోగతిపై శిక్షణ

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు నీరు సమృద్ధి ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై పంచాయతిపురోగతి వెర్షన్ 2,0 పై ప్రజా ప్రతినిధులు మండలస్థాయి అధికారులు గ్రామ పంచాయతి కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు శుక్రవారం మండల పరిషత్తు సభ భవనంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీవో షాకిర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాలు జరిగాయి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతిపురోగతి ప్రణాళికను తయారు చేసేందుకు ఈశిక్షణ ద్వారా 9 అంశాలను తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ రెడ్డి ఎంఈఓ రామస్వామి రెడ్డి పశు వైద్యాధికారి లక్ష్మీదేవి ఉపాధి వెలుగు అధికారులు వసంత్ కుమార్ సుజాత ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు గ్రామ పంచాయతికార్యదర్శులు పాల్గొన్నారు



# వంతెన పై విద్యుత్ దీపాల ఏర్పాటుకు పరిశీలన



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు కొండపేట హై లెవెల్ వంతెన పై విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం మండల కన్వీనర్ కే.విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం వంతెన పై పరిశీలించారు.ఎన్నో ఏళ్లుగా వంతెన పై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని రెండు గ్రామ పంచాయతీల ప్రజలు కోరడంతో ఈ విషయాన్ని మండల కన్వీనర్ ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వారు ఇరువురు స్పందించి విద్యుత్ దీపాలు వేయించాలని చెప్పడంతో కన్వీనర్ రెండు గ్రామ పంచాయతీల సర్పంచులు కే.వెంకటసుబ్బయ్య, తుంగ చంద్ర యాదవ్,కార్యదర్శి రామసుబ్బారెడ్డిలతో కలిసి వంతెన పరిశీలించారు. స్తంభాలు ఎన్ని ఏర్పాటు చేయాలి.ఎక్కడ ఏర్పాటు చేయాలి అన్న విషయమై చూడటం జరిగింది.వీలైనంత త్వరలో స్తంభాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండపేట మాజీ సర్పంచ్ మన్నె మోహన్ రెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఉమా మహేశ్వర్ రెడ్డి,ఆవుల పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాపాడులో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం




**చాపాడు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమములో బాగంగా శుక్రవారం చాపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని సభాభవనం నందు మండల అధ్యక్షుడు తెనిదేల లక్ష్మయ్య అధ్యక్షతన, ఎంపీడీవో వీర కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురువిరెడ్డి పాల్గొన్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని అన్నీ గ్రామ పంచాయతీల క్లాప్ మిత్ర , క్లాప్ మిత్ర షెడ్స్ సిబ్బంది పాల్గొన్నారు. వారందరికీ చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య పరీక్షలు నిర్వహించడమైనది. ఆరోగ్యకరమైన అలవాట్ల గురించి క్లుప్తంగా వివరించి చెప్పడమైనది. వారికి గౌరవ ప్రదమైన వాతావరణంలో వివిద పథకాలను తెలిపి వారి సమస్యను పరిష్కరించుటకు కృషిచేయడమైనది. ఈ కార్యక్రమములో మండల పరిషత్తు అద్యక్షులు టి. లక్షుమయ్య, కె సి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మెన్ డి. గురువీరెడ్డి, ఎంపీడీఓ ఏ. వీర కిశోర్ మరియు, డిప్యూటీ ఎంపీడీఓ. యం హరినాథ్, వైద్యాధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ముస్లిం కమ్యూనిటీ హాల్ వీధి వాసుల త్రాగునీటి సమస్య పరిష్కరించాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎల్ఐసి ఆఫీసు సమీపంలోని ముస్లిం కమ్యూనిటీ హాల్ వీధి వాసుల త్రాగునీటి సమస్య పరిష్కరించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ నాయకులు కోరారు. శుక్రవారం వారు ఈ వీధిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మున్సిపాలిటీ వారి మంచినీరు పైపులైన్ వీధిలో లేకపోవడం వలన పక్క వీధిలో నుంచి కనెక్షన్ ఇవ్వడం వలన వీరికి సమయానికి నీరు రాక అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటిగంటకు రెండు గంటలకు అది కూడా ఒక పదినిమిషాలు ఇరవై నిమిషాల పాటు నీళ్లు వస్తాయని, ఆ కొద్ది సమయంలో అందరికీ నీళ్లు అందడం లేదని వివరించారు. కావున మున్సిపల్ కమిషనర్ ఈ వీధిలో ప్రజలకు సమయానికి నీరు అందే విధంగా కొత్త పైప్లైన్ ఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, రాయలసీమ ఇన్చార్జ్ ఎండి అయూబ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష కార్యదర్శి మహమ్మద్ రఫీ సభ్యులు అల్లాబకాష్, ముక్తాయర్, ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మాధవిని దూషించిన కేసులో ఇరువురు అరెస్ట్

**కడప - మేజర్‌న్యూస్:** కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డిని దూషిస్తూ సోషల్ మీడియా (ఫేస్ బుక్) లో పోస్ట్ చేసిన ఇరువురిని అరెస్టు చేసినట్లు కడప వన్ టౌన్ సిఐ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ నెల 25న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి కడప నగరం పీఎస్ వద్దకు వచ్చి, తాను ప్రస్తుతం కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడు గా పనిచేస్తున్నానని మరియు ఆయన భార్య రెడ్డప్పగారి మాధవి కడప నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారని తెలిపారు. 2024 శాసనసభ ఎన్నికలకు ముందు, పార్టీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే కారణంతో తెలుగుదేశం పార్టీ నుండి బహిష్కరించబడిన కొంతమంది తన భార్యపై దుర్భాషలాడే, అసభ్యకరమైన, అవమానకరమైన భాషతో వీడియోను రికార్డ్ చేశారు. నాభార్య మాధవిని అవమానించడం, పరువు తీయడం, బెదిరించడం అనే ఉద్దేశ్యంతో వారు ఆమెపై మాటలతో దాడి చేశారు, అంతేకాకుండా, సమాజంలో అశాంతి సృష్టించాలనే, వివిధ వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొట్టాలనే దురుద్దేశంతో, వారు ఈ సంఘటనను వీడియోలో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో ప్రసారం చేశారు. ఇటీవల, కడప నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల, ప్రజల ప్రశంసలు వస్తున్నందున, దీనిని తట్టుకోలేని కొంతమంది వ్యక్తులు దురుద్దేశం పూర్వకంగా కందుకూరు కుమార్ అనే ఫేస్ బుక్ పేజీ నుండి కొంతమంది ప్రోద్బలంతో సదరు వీడియోను ఫేస్‌బుక్ లో కుట్రపూరితంగా సర్క్యులేట్ చేశారు, అలాగే ఇస్మాయిల్ భాష ఇతరులు కూడా మాధవి గారిని కించపరిచే ఉద్దేశ్యంతో మరియు ఆమె గౌరవాన్ని మరియు ప్రజా ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో వీడియోను ఎలాంటి ఆలోచన లేకుండా షేర్ చేశారు. దానిపై ఆయన పై వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయబడింది. ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాలతో దీనిపై దర్యాప్తు చేశారు. వీడియోలో అభ్యంతరకరమైన భాష, అవమానకరమైన, అసభ్యకరమైన రీతిలో ఉపయోగించిన విజయ లక్ష్మి ఏ విజయ రెడ్డికి, ఇటీవలి కాలంలో అదే విషయాన్ని ప్రసారం చేసిన ఇస్మాయిల్ భాష అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి తగురీతిలో కౌన్సెలింగ్ చేసి నోటీస్ యివ్వడమైనది. కందుకూరి కుమార్ పేరుతో ఫేస్ బుక్ పేజీ నిర్వహిస్తున్న నిందితులను మరియు ఇతని వెనుక ఉన్న ఇతర వ్యక్తులను పట్టుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోంది. వీలైనంత త్వరగా సాంకేతిక సహాయం తో వారిని పెట్టుకొంటామని సిఐ రామకృష్ణ తెలిపారు. ఇక ఇందులో ఇప్పటివరకు సుమారు 15 వరకు వీడియో షేర్ అయిన ఫేస్ బుక్ పేజీలను ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఫేస్ బుక్ నుండి తొలగించడం జరిగింది. సోషల్ మీడియాలో అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసినా, మహిళలను కించపరిచినా సహించేది లేదని, అవసరం అయితే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో భూ కబ్జాలపై నిగ్గు తేల్చాలి

### యంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రతినిధి ఎదురూరు బాబు




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలంలో విలువైన ప్రభుత్వ భూములు, గిరిజనుల,సామాన్య ప్రజల భూములు 2019 నుండి 2023 వరకు అక్రమంగా ఆక్రమించబడ్డాయన్న ఆరోపణల నేపథ్యంలో స్థానికంగా తీవ్ర ఆందోళన చోటుచేసుకుందని ఈ భూ కబ్జాలకు పాల్పడినవారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులేనని యంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు తీవ్ర ఆరోపణలు చేశారు.ఇప్పటికే కొంత మంది అధికారులకు స్పందన రూపంలో అర్జీలు కూడా ఇవ్వడం జరిగిందని అయితే వాటికి న్యాయం జరగక పోగా వారిని బెదిరిస్తున్నారని వీటి మీద ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు ఎలాంటి స్పష్టమైన విచారణ చేపట్టకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజల ఆస్తులను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమిస్తున్నా అధికారులు మాత్రం మౌనంగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోందని బాబు విమర్శించారు.ఇక పై ప్రజల్లో ఉద్భవిస్తున్న అనిశ్చితి, ఆగ్రహాన్ని తేలికగా తీసుకోవద్దని ఆయన హెచ్చరించారు.ఈ భూ కబ్జాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.అంతేకాదు పూర్తి వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలి. లేదంటే అధికారులు ప్రజల దృష్టిలో నిందితులుగా నిలబడతారని పేర్కొన్నారు. తక్షణమే ప్రత్యేక దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఎదురు బాబు, ప్రజల్లో రోజురోజుకీ పెరుగుతున్న అసహనానికి అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# మెగా డిఎస్సీ పై అభ్యంతర పరిష్కార కమిటీలు ఏర్పాటు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం 15 న డిఎస్సీ అభ్యర్థుల తుది ఎంపిక జాబితాలను విడుదల చేసి, మెగా డి.ఎస్.సి 2025 అధికారిక వెబ్సైట్లో ఉంచడం జరిగింది. ఆ ఎంపిక జాబితాపై అభ్యర్ధులకు ఎటువంటి ఫిర్యాదులు అభ్యంతరాలు ఉన్నా, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం జిల్లా స్థాయి పోస్టుల ఎంపికకు సంబంధించి సంబంధిత జోనల్ ఆర్డీజెడీ, ఆ జోన్లోని ఇద్దరు జిల్లా విద్యా అదికారుల తో కూడిన జోనల్ కమిటీ, జోన్ రాష్ట్ర స్థాయి పోస్టులకు సంబంధించి ముగ్గురు రాష్ట్ర స్థాయి అధికారులతో రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ రీడ్రెసల్ కమిటీలు (అభ్యంతర పరిష్కార కమిటీలు) ఏర్పాటు చేయడం జరిగినది. ఈ జోనల్ స్థాయి, రాష్ట్ర స్థాయి కమిటీలు 15 రోజులలో తమకు అందిన ఫిర్యాదులు అభ్యంత రాలు పరిష్కరించడం జరుగు తుంది.అభ్యర్ధులు జోనల్ కమిటీ నిర్ణయంపై సంతృప్తి చెందనట్ల యితే, రాష్ట్ర స్థాయి కమిటీకి అప్పీల్ చేసుకోవచ్చు. కావున అభ్యర్ధులు తమ అభ్యంతరాలను సమర్పించేందుకు సంబంధిత జోన్ కమిటీ లేదా రాష్ట్ర స్థాయి కమిటీని సంప్రదించవచ్చు.ఒక వేళ రాష్ట్ర స్థాయి కమిటీ తీర్పుపై కూడా అభ్యర్ధి సంతృప్తి చెందనట్లయితే, తుది అప్పీల్ కోసం ఫైనల్ అప్పీలేట్ అథారిటీ (పాఠశాల విద్యా సంచాలకులు) వద్ద అర్జీ చేసుకోవచ్చు. ఆ ఫిర్యాదులను అభ్యంతరాలను 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుంది. ఫైనల్ అప్పీలేట్ అథారిటీ నిర్ణయం చివరి నిర్ణయంగా పరిగణించ బడుతుంది.కావున మెగా డి.ఎస్.సి-2025 అభ్యర్థులు తమ ఎంపికకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు అభ్యంతరాలు ఉన్నట్లైతే 25 అక్టోబర్, 2025లోపు సంబంధిత జోన్ రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ రీడ్రెసల్ కమిటీలను సంప్రదించవచ్చు. 25 అక్టోబర్, 2025లోపు వచ్చిన ఫిర్యాదులను /అభ్యంతరాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవటం జరుగుతుంది ఆ తర్వాత వచ్చిన ఫిర్యాదులను అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొనబడవు.. ఫిర్యాదులు అభ్యంతరాలను సమర్పించుటకు విధానం: అభ్యర్థులు తమ ఫిర్యాదులు అభ్యంతరాల ప్రింటెడ్ హార్డ్ కాపీను సంబంధిత కమిటీకి పంపించాలి అదే పిర్యాదులు అభ్యంతరాలను ఈ-మెయిల్ ద్వారా సంబంధిత కమిటీకి పంపించ వలసి ఉంటుంది.

# గ్రామ పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

### పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు




చెన్నూరు మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిషత్ సభా భవనంలో సర్పంచులు,ఎంపీటీసీలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలనకు సంబంధించి అన్ని విషయాల గురించి కచ్చితంగా డేటాను సేకరించడం, దానిని ఆన్లైన్ నందు నమోదు చేయడం నుండి విషయాలను అవగాహన కల్పించడమైనది.అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు కలసి పంచాయతీని అభివృద్ధి ఎలా చేయాలో అని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.కావున పంచాయతీలను అభివృద్ధి ముందుకు తీసుకెళ్లే దశలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,ఎంఈఓ గంగిరెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,శాఖల మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణపై ప్రత్యేక ప్రణాళికలు

### టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప - మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాల నియంత్రణ, మహిళలపై నేరాలను అరికట్టడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, మహిళలపై నేరాలను అరికట్టడంపై చేపట్టాల్సిన ప్రణాళికపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం రాత్రి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబందిత శాఖల అధికారులతో సమీక్షా ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీషెల్కే నచికేత్ విశ్వనాథ్ , జేసీ అదితి సింగ్, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, జిఎస్టీ డిప్యూటీ కమిషనర్, జిల్లా సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ నోడల్ అధికారి జి. సుమతి, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డీఆర్డీఏ, మెప్మా పీడీలు రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, ఎక్సయిజ్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 25 నుంచి 29 వరకు జరిగే సేవింగ్స్ పై ఇంటింటికి వెళ్లి చెప్పడం, సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులు, అక్టోబరు 7 నుండి 13 వరకు విద్య, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, తదితరమైనవి, అక్టోబర్ 14 నుండి 18 వరకు టూరిజం, సేవా రంగం, రెన్యూబుల్ ఎనర్జీ, ఆటో మోబైల్స్, తదితరమైనవి, అక్టోబరు 19న రాష్ట్రవ్యాప్తం గా అన్ని జిల్లాల్లో దీపావళి వేడుకలతో ఒక గొప్ప ముగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్ధాల నివారణతో పాటు, మహిళలపై నేరాలను అరికట్టడం, మహిళలకు భద్రత కల్పించడంపై జిల్లా పోలీసు యంత్రాంగంతో రెవెన్యూ, మున్సిపల్, డీఆర్డీఏ, మెప్మా, డ్వామా అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలురూపొంచాలన్నారుజిల్లా లో పూర్తిస్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలను జిల్లా ఎస్పీ కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టేందుకు తీసుకుంటున్న పటిష్టమైన చర్యలను, వివిధ చోట్ల చెక్‌పోస్టుల పరిస్థితి, వాహనాల తనిఖీని వంటి అంశాలపై మాట్లాడి జిల్లా ఎస్పీకి పలు సూచనలు చేసారు.



జిల్లాలో మహిళలపై నేరాలను, మత్తుపదార్థాలను, గంజాయిని పూర్తి స్థాయిలో నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ వర్గాల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో డ్రగ్స్ వినియోగం, రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టడం సాధ్యపడుతుందన్నారు. మత్తుపదార్థాల వినియోగాన్ని మాన్పించేందుకు జిల్లాలో డీ అడిక్షన్ సెంటర్‌ను యాక్టివ్ చేయాలని, పాఠశాలలు, విద్యాలయాల్లో విస్తృతంగా అవగాహన పెంచాలన్నారు. అలాగే గ్రామ స్థాయిలో అన్ని సచివాలయాల పరిధిలో నేరాల నియంత్రణపై అవగాహన పెంచే పోస్టర్లను అంటించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా.. అన్ని కుటుంబాలకు మత్తు పదార్థాల నివారణ, నేరాలను అరికట్టడం వంటి అంశాలపై అవగాహన పెంచేందుకు మున్సిపల్, డిఆర్డీఏ, మెప్మా, అనుబంధ శాఖకు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాను నేర రహితంగా తీర్చడంలో అన్ని శాఖలు తమ వంతు బాధ్యతను తీసుకోవాలన్నారు.